అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1 వరంగల్ హనుమకొండ | జయశంకర్ భూపాలపల్లి జనగామ, హబూబాబాద్ ములుగు

శుక్రవారం 27.01.2023



మహనీయుల త్యాగాలను మరవద్దు : మంత్రి ఎర్రబెల్లి

- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- తొర్రూరులో 100 అడుగుల జాతీయ జెండా ఎగరవేత

నవతెలంగాణ-తొర్రూరు

నాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితమే నేటి స్వతంత్ర గణతంత్ర దినోత్సవ వేడుకలని, ఆ మహనీయుల త్యాగాలను మరవద్దు అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు లోని స్కూళ్ల ఆవరణ, స్థానిక మసీదులో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాంధీజీ, అంబేద్కర్ వంటి మహనీయుల చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర, నియోజకవర్గంలో వేలాది కోట్లతో వివిధ పథకాల అమలుతో సాధించిన ప్రగతిని మంత్రి వివరించారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దదని, స్వాతంత్ర్యం పొందిన తర్వాత రాజ్యాంగాన్ని రూపొందించుకొని, అమలు చేసుకోవడం మొదలై నేటికీ 73 ఏళ్ల పూర్తి అయ్యాయని చెప్పారు. దేశ పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ



సమాన అవకాశాల్ని అందించడానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను ఘనం గా నిర్వహించుకున్నామని, దేశ కీర్తి ప్రతిష్ఠను దశదిశలా చాటుకున్నామని అన్నారు. ఉద్యమ నాయకుడిగా తన ప్రాణాలను ఫణంగా పెట్టి కెసిఆర్ సాధించిన తెలంగాణ అనతికాలంలోనే దేశంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలి చిందని అన్నారు. అనేక వినూత్న పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలిచిందని, తెలంగాణ మోడల్ ను దేశ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. బంగారు తెలంగాణ సాధించి న కెసిఆర్, బంగారు భారత నిర్మాణంలో భాగంగానే జాతీ యస్థాయికి వచ్చాంన్నారు. దేశంలో, రాష్ట్రంలో, పాలకుర్తి నియోజకవర్గంలో ఎంతో ప్రగతిని సాధించామని, ఇంకా సాధించాల్సింది ఎంతో ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సీఎం కేసీఆర్ దిశా నిర్దేశంలో తెలంగాణ తరహాలోనే దేశం కూడా గర్వించదగ్గ అభివద్ధిని సాధించాలని కోరుకుంటున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పుర ప్రముఖులు, ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రంగాపురం గ్రామంలో జరుగుతున్న ఈఫ్తార్ దర్గా వేడుకల్లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నమాజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి స్థానిక సర్పంచ్ వల్లూరి సైదులు కోఆప్షన్ నెంబర్ నాసీర్ తదితరులు పాల్గొన్నారు.



క్షణికావేశాలతో ప్రాణాలు తీసుకోవద్దు : మంత్రి

నవతెలంగాణ-పాలకుర్తి

క్షణికావేశాలతో ప్రాణాలను తీసుకొని కుటుంబాన్ని అనాధగా చేయరాదని, చావుకు సమస్య పరిష్కారం కాదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని పెద్దతండ కే లో గత మూడు నెలల క్రితం మూడు రోజుల వ్యవధిలో భార్యాభర్తలు బానోతు మురళి స్వర్ణ దంపతులు మతి చెందడంతో ఇద్దరూ కుమార్తెలతో పాటు కుమారుడు అనాధలయ్యారు. మృతుల కుటుంబాన్ని ఆదుకునేందుకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 50,000 నగదును అందజేయాలని ప్రజాప్రతినిధులకు అందజేసి ఆర్థిక చేయూతను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాటాడుతూ విద్యార్థులకు ఆలన పాలన చూపెట్టాల్సిన సమయాల్లో ప్రాణాలను అర్ధాంతరంగా తీసుకోవద్దని అన్నారు. అనాథలైన విద్యార్థులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. క్షణికావేశాలతో ప్రాణాలను తీసుకోరాదని గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత యువతపై ఉందని అన్నారు. సర్పంచ్ లావుడియా శాంతమ్మ, ఎంపీటీసీ లావుడియా లలిత దేవేందర్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవా నాయక్, తండావాసులు లావుడియా శ్రీను, నాయక్, మంగ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉప ఆరోగ్య కేంద్రంగా మార్చేందుకు కృషి

- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ-లింగాలఘనపురం

గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉప ఆరోగ్య కేంద్రంగా మార్చేందుకు కషి చేస్తానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. గురువారం మండలంలోని నాగారం గ్రామము లో దుంబాల శత్రజ్ఞారెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ దుంబాల శత్రజ్ఞారెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన ఈ భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తన వంతు సహాయంగా జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆరోగ్య సబ్ సెంటర్ గా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ముఖ్యులు కొందరు తమ వద్దకు వచ్చి గ్రామ అభివద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారని, గ్రామ అంతర్గత రోడ్లు మంజూరుకు ప్రాతిపదికలు పంపామని అన్నారు. నాగారం గ్రామంలో కమ్యూనిటీ భవనాలు ఇతర అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోట్ల భాస్కర్, ఎంపిటిసి మార్పు కష్ణవేణి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, మదార్, డాక్టర్ లవకుమార్ రెడ్డి, దుంబాల కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



నిరుపేదలకు ఇండ్ల పట్టాలు వచ్చే వరకు ఉద్యమాలు

- ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య
- కేవీపీఎస్ పూర్తి మద్దతు : జాన్‌వెస్లీ
- ఉద్యమాల్లో మహిళలలు ముందు ఉండాలి : మాధవి

నవతెలంగాణ-భూపాలపల్లి





నిరుపేదలకు ఇండ్ల పట్టాలు వచ్చేవరకు పోరాడుడేనని ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య అన్నారు. గురువారం జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువు శిఖం భూమిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో సుమారు 500మంది గుడిసెలు వేయగా రెండవ రోజు కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ, సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు మాధవి తో కలిసి వీరయ్య పాల్గొని గుడిసె వాసులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటిని పూర్తి స్థాయిలో అమలు చేయలేద న్నారు. అనంతరం కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ మాట్లాడుతూ తమ పార్టీ నిర్వహిస్తున్న భూ పోరాటాలకు కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దారులు చెరువులు భూములు కబ్జా చేస్తున్న బడాబాబులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. పేద ప్రజలు గుడిసెలు వేసుకుంటే కేసులు పెడుతున్నారన్నారు. అనంతరం సీఐటీయూ రాష్ట్ర నాయకులు మాధవి మాట్లాడుతూ.. ఉద్యమాల్లో మహిళలలు ముందు ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వచ్చి ఐనా సరే భూమిని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కాంపెటి రాజన్న, చెన్నూరి రమేష్ ,పొలం రాజేందర్, దమేర కిరణ్,జిల్లా కమిటీ సభ్యులు డబ్బా రాజన్న,అతుకురి శ్రీకాంత్, పొలం చిన్న రాజేందర్, సకినాల మల్లయ్య, గుర్రం దేవందర్ పార్టీ నాయకులు బొడ్డు కిషోర్,బొడ్డు స్మరన్, రిత్విక్, విజయ్, మహేందర్‌తోపాటు గుడిసె వాసులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - ములుగు



జిల్లాలోని ప్రజలకు మౌలిక వసతులను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లా ప్రజలకు వైద్యం, విద్య, పోషకాహారం అందేందుకు ఆయా శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరిలో జరిగే మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. వారం వారం అధిక సంఖ్యలో సందర్శకులు వస్తుండడంతో వారి కోసం చేపట్టిన 3 వసతి గృహాల నిర్మాణాన్ని జూలై కల్లా పూర్తి చేస్తామన్నారు. రూ.1.7కోట్లతో ములుగు మండలం ఇంచర్ల, గోవిందరావుపేట మండలం చల్వాయి తోపాటు తాడ్వాయి మండల కేంద్రంలో మూడు వసతి షెడ్ ల నిర్మాణాన్ని చేపట్టి ప్రత్యేకంగా కిచెన్ షెడ్యూల్ సైతం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో షెడ్ లో 300 మంది భక్తులకు సౌకర్యవంతంగా ఉండలా అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఘట్టమ్మ దేవాలయం వద్ద మరో షెడ్ నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయం పక్కన పోలీసు కార్యాలయానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద సమీకత కలెక్టరేట్ ప్రక్కన స్థలం కేటాయించామని టెండర్ ప్రక్రియ పూర్తయిందని త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. దివ్యాంగుల కోసం సఖి సెంటర్ పక్కన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే ప్రాంతంలో రూ.1.4 ఓట్లతో చైల్డ్ హోమ్ ను కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు భరోసా సెంటర్ ను కూడా ఇక్కడే నిర్మిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థుల కోసం గ్రూప్స్ లో శిక్షణ పొందేందుకు ఐటిడిఎ ద్వారా ఏర్పాటుచేసిన ఉచిత శిక్షణ కేంద్రాలు మంచి ఫలితాలు ఇచ్చాయన్నారు. శిక్షణ కేంద్రాలలో శిక్షణ పొందిన 98 శాతం అభ్యర్థులు సక్సెస్ రేట్ ను సాధించారన్నారు. మన ఊరు మనబడి కింద 125 ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ. 50 కోట్లను విడుదల చేసిందని ఈ పనులన్నీ త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులను ముందస్తుగానే పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. గట్టమ్మ దేవాలయం నుండి జరుగుతున్న ఎన్ హెచ్ విస్తరణ పనులను వర్షాకాలంలోపే పూర్తయ్యేట్లు చూస్తామన్నారు. ఎన్ హెచ్ అధికారులను సమన్వయం చేసుకొని ట్రాఫిక్ రద్దీగా ఉండే గ్రామాలలో అండర్పాస్ నిర్మాణాలతో పాటు జిల్లా కేంద్రం తో పాటు పెద్ద గ్రామాలలో ఫుడ్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. జంగాలపల్లి నుండి గాంధీనగర్, ఎటురునాగారం నుండి భద్రాచలం వెళ్లే రహదారులను జాతీయ రహదారులుగా మార్చే అవకాశం ఉందన్నారు.జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు చేపట్టి వెంకటాపురం నూగురు మండలం బీసీ మరి గూడెం, ఏటూరునాగారం ములుగు జిల్లా కేంద్రంలో డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో డిపిఅర్ఓ రఫిక్ పాల్గొన్నారు..

అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

- ఈ ఏడాది 54శాతం బొగ్గు ఉత్పత్తి
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జీఎం శ్రీనివాసరావు

నవతెలంగాణ- కోల్‌బెల్ట్



ప్రతి ఒక్కరూ సంస్థ అభివృద్ధిలో తద్వారా ప్రాంత అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి, నవభారత నిర్మాణానికి భాగస్వాములు కావాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. గురువారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ గ్రౌండ్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. భూపాలపల్లి ఏరియాలో సంస్థ కార్యక లాపాలైన బొగ్గు వెలికితీత ప్రారంభించి 35 ఏళ్ల గడిచిందని, నాడు కుగ్రామంగా ఉన్న భూపాలపల్లి నేడు పారిశ్రామికంగా దినదినాభివద్ధి చెందుతూ జిల్లా కేంద్రంగా రూపాంతరం చెందిందదన్నారు. ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కేవలం బొగ్గు వెలికితీతనే కాకుండా, థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ఉత్పత్తితో దేశంలోనే నెంబర్ వన్ సంస్థగా ఎదిగిందని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం లో ఏరియాకు నిర్దేశించిన 38.43 లక్షల టన్నులకు గాను 20.77 లక్షల టన్నులతో 54 శాతం ఉత్పత్తి సాధించిందని అన్నారు. అండర్ గ్రౌండ్ గన్నుల్లో పాత ఎస్పిఐ యంత్రాల పనితీరు, ఇసుక కొరత, మెడికల్ ఇన్ వాలిడేషన్ ద్వారా నైపుణ్యం కలిగిన ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పదవి విరమణ పొందడం, ఉద్యోగుల గైర్హాజర్ తదితర కారణాలవల్ల ఆశించిన మేర ఉత్పత్తి సాధించలేకపోయామని తెలిపారు. ఏరియాలో సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా 1058 మందికి కారుణ్య నియామక పత్రాలు అందించామన్నారు. నూతనంగా 994 డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్లు నిర్మించి అలాట్మెంట్‌కు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సింగరేణి సేవా సమితి ద్వారా సింగరేణి ప్రభావిత గ్రామాల యువతకు మోటార్ డ్రైవింగ్, టైలరింగ్ తదితర కోర్సులలో శిక్షణ నిచ్చి, సర్టిఫికెట్లు అందించామన్నారు. ఇటీవల పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగార్థులకు సింగరేణి ఆధ్వర్యంలో ఫిజికల్ ట్రైనింగ్ ఇప్పించినట్టు చెప్పారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృత కార్యక్రమాలతో ఆహుతులను అలరించారు. కార్యక్రమంలో భాగంగా ఏరియాలోని ఉత్తమ ఉద్యోగులను జిఎం శ్రీనివాసరావు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బళ్లారి మాధవి శ్రీనివాస రావు సేవ అధ్యక్షురాలు, ఎన్. రామలింగం ఏజీఎం (ఈఅండ్ఎం), కేటికే ఓసి-టు ప్రాజెక్ట్ ఇంచార్జ్ వెంకటరామిరెడ్డి, ఎస్ వి రావు కిటికే వన్ గ్రూప్ ఏజెంట్, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, ఆయా గనుల మేనేజర్లు, టిబిజికేఎస్ యూనియన్ నాయకులు రత్నం సమ్మిరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాస్, వివిధ గనుల వెల్ఫేర్ ఆఫీసర్లు, భూపాలపల్లి ఏరియా ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు, ఎస్అండ్ పిసి సిబ్బంది, స్కౌట్స్ అండ్ గైడ్స్, రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు.



'క్రీడల్లో గెలుపోటములు సహజం'

నవతెలంగాణ-గణపురం

క్రీడల్లో ఓటమి గెలుపులు సహజమని ఓడినవారు నిరుత్సాహపడకుండా మరోసారి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడాలని ముదిరాజ్ మహాజనసభ జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్, కుల సంఘం మండల అధ్యక్షుడు మాల రవి తెలిపారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తల్లిదండ్రులు సమ్మక్క, రాజయ్య జ్ఞాపకార్థం మండలంలోని బుద్దారం గ్రామంలో ముదిరాజ్ సంఘానికి వాలీబాల్ మెటీరియల్ అందించారు. అనంతరం క్రీడలు నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్లం స్వామి ముదిరాజ్, గణపసముద్రం మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ అచ్చునూరి సంపత్ ముదిరాజ్, స్థానిక ఉపసర్పంచ్ మల్లెవెని రవి ముదిరాజ్, గ్రామకమిటి అధ్యక్షులు మాల రమేష్ ముదిరాజ్, మల్లెవెని సారంగం, వేణు, మాల పెద్ద భద్రయ్య, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేశ రాజకీయాలపై భారత్ జోడో యాత్ర గుణాత్మక మార్పు

- రాష్ట్రంలో ఎన్నికలెప్పుడు వచ్చిన ఎగిరేది కాంగ్రెస్ జెండాయే..
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి



దేశ రాజకీయాలపై భారత్ జోడో యాత్ర గుణాత్మక మార్పు తీసుకొస్తుందని, దేశంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం నుండి రెండు నెలల పాటు భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర సత్యనారాయణ రావు భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా హాత్ సే హాత్ జోడో యాత్రను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి తోపాటు రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి యాత్ర చేపట్టారు. గురువారం భూపాలపల్లి రూరల్ అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య ఆధ్వర్యంలో భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామం నుండి యాత్రను ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు. ఆజంనగర్, నాగారం, రాజీవ్ నగర్, గొల్లబుద్దారం, చికెన్ పల్లి, రాంపూర్ గ్రామాల్లో జాతీయ జెండాతో పాటు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ యాత్ర కొనసాగించారు. ఆయా గ్రామాల్లో యాత్రనుద్దేశించి గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. ఎనిమిదేళ్ల పాలనలో ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ పేద ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. దేశానికి దశదిశా నిర్దేశించగల రాహుల్ గాంధీయే నని తెలిపారు. దేశ సమగ్రతను కాపాడేది కాంగ్రెస్ పార్టీ అని, రాహుల్ గాంధీ దేశ ప్రజలకు ఒక నమ్మకాన్ని కలిగించారని గుర్తు చేశారు. రాహుల్ పై బీజేపీ చిల్లర ఆరోపణలు చేస్తోందని అన్నారు. ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు. నియోజకవర్గంలోకి అన్ని గ్రామాల్లో 60 రోజుల పాటు హాత్ సే హాత్ జోడో యాత్రను చేస్తున్నట్లు వివరించారు. ఈ యాత్రలో రూరల్ మండల నాయకులు రామినేని రవీందర్, అంబాల శ్రీనివాస్, నరెడ్ల తిరుపతి రెడ్డి, పంచవేని సంపత్ రావు, ఆరు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తడకల రాజు, సోమిశెట్టి మహేష్, గట్టయ్య, రామకష్ణ, సుదర్శన్, రాజునాయక్, జయపాల్, నర్సింహరాములు, జీవన్, లక్ష్మణ్, అంబాల రాజు, సునావత్ రాజన్న, రమేష్, సురేష్ లతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జయశంకర్-భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాసులకు అవార్డు అందజేస్తున్న కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



విద్యార్థులు కష్టపడి చదవాలి

- విశ్వతేజ ఫౌండేషన్ చైర్మన్ సంపత్

నవతెలంగాణ-రేగొండ

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని విశ్వతేజ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సంపత్ అన్నారు. గురువారం రేగొండ మండలం రంగయ్యపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రంగయ్యపల్లి గ్రామానికి చెందిన చిలివేరు సంపత్ వారి కుమారుడి స్మారకార్థం ఏర్పాటు చేసిన విశ్వతేజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు చెందిన వంద మంది విద్యార్థులకు కంపాక్స్ బాక్సులు బహుకరించారు. ముఖ్యఅతిథిగా సర్పంచ్ దగ్గు సంధ్యా, వెంకన్న హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తమ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని ఆమె అన్నారు. ఉప సర్పంచ్ రమేష్, ఎస్ఎంసీ చైర్మన్ నూనె సరిత సంపత్ రావు, పున్నం తిరుపతి, వంగా అనిత, చిలివేరు అనిత, వార్డు సభ్యులు బండి రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేయడం ఖాయం

- నియోజక వర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర
- సీజనల్ బెగ్గర్స్ వస్తూ..పోతుంటారు : అమృతరావు

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్



కాంగ్రెస్ జెండా నియోజకవర్గంలో ఎగరేయడం ఖాయమని ఆపార్టీ నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరా అన్నారు. గురువారం స్థానిక గాంధీ చౌరస్తాలో జాతీయ పతాకం, పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామగ్రామాన ప్రజల్లో ఆదరణ కలిగే ఉందని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రజల స్పందన కాంగ్రెస్సేనని, గడప గడపకు వెళ్తే రానున్న రోజుల్లో కాంగ్రెస్ ఎన్నికల్లో ఉండి, కష్టాల్లో పడిందని కాంగ్రెసు వీడి, మరలా ఎన్నికలు అనగానే ముందుగా ఇతర పార్టీల నుంచి వలస వస్తున్నారని అన్నారు. మేము అందరిని కలుపుకొని ముందుకు సాగుతామని, ఫిబ్రవరి 6నుంచి హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దొంతి నీకు సరైంది కాదు పార్టీ కోసం కష్టపడేది ఒకరైతే, పదవులు లాక్కొని వెళ్ళేది మరోకరాని.. ముఖ్యంగా ఎస్సీ నియోజక వర్గమైన ఈ ప్రాంతంలో వేరే నియోజక వర్గ ప్రాంత నాయకుడైన దొంతి మాధవరెడ్డి పెత్తనమెంటని ధ్వజమెత్తారు. పార్టీ అభ్యున్నతికి ఎవరొచ్చినా కలిసి పార్టీ విస్తరణకు పాటుపడే పనిలో ముఖ్య భూమిక పోషిస్తామని, దళిత నియోజక వర్గ కేంద్రమంటే ఇంత అలుసు అవసరం లేదని, పార్టీలో ఎవ్వరూ చేరిన దానికి తాము సంసిద్ధంగా ఉన్నామన్నారు. కానీ తమ ప్రమేయం, సమాచారం లేకుండా ఇతర ప్రాంత నేతలు తమ నియోజక వర్గంపై అత్యుత్సాహం చూపితే ఊరుకోబోమని నియోజక వర్గ సీనియర్ నాయకులు అమృతరావు హెచ్చరించారు. పార్టీని కాపాడుకుంటూ పనిచేసే కార్యకర్తలు ఎప్పటికీ పార్టీ వెన్నంటే ఉన్నారని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ లింగాజీ, మహిళా ఉపాధ్యక్షురాలు విజయ మేరీ, మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, డీసీసీ డైరెక్టర్ చింత ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, నాగయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, రాష్ట్ర యువజన నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బస్వగానీ అనిల్ గౌడ్, రఘునాథపల్లి ఎంపిపి వరలక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, సోషల్ మీడియా ఇంచార్జీ రాజ్ కుమార్, పాల్గొన్నారు.

లింగాలఘనపురం : తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పిసిసి సభ్యురాలు సింగపురం ఇందిరా ధీమా వ్యక్తంచేశారు. గురువారం మండల్ హెడ్ క్వార్టర్ లో మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్రను ఆమె ప్రారంభించి మాట్లాడారు. మండల కేంద్రానికి చెందిన పలువురు యూత్ నాయకులను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించరు. డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజి, డిసిసి ఉపాధ్యక్షులు జగదీశ్వర్రెడ్డి, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జాతీయ అధికార ప్రతినిధి క్రాంతికుమార్, నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్‌గౌడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపత్ మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్ శాఖ అధ్యక్షులు రాజారెడ్డి, సర్పంచ్ సాదం విజయ మనోహర్ , ఎంపిటిసి కెమిడి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు


జిల్లా ఎస్పికి ఆంత్రిక్ సురక్ష సేవ పతకం


నవతెలంగాణ- ములుగు



అంత్రిక్ సురక్ష సేవ పథకాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అందుకున్నారు. తిరుగుబాటు నిరోధక, అంతర్గత భద్రత కార్య-కలాపాల విభాగంలో కనీసం రెండు సంవత్సరాల పాటు నిరంతర సేవలు అందించిన పోలీసు సిబ్బందికి, మిలిటెన్సీ ప్రభావిత ప్రాంతాల్లో సేవలు అందించిన వారు ఈ పతకానికి అర్హులు. ఇందులో భాగంగా వామపక్ష తీవ్రవాద ప్రాంతంలో భాగంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ని ములుగు జిల్లా కు చెందిన 13 మందికి ఈ అవార్డు దక్కడం గర్వకారణం. వామపక్ష తీవ్రవాదానికి కేంద్రం గా ఉన్న ములుగు జిల్లా ను శాంతియుత జిల్లా గా, అభివృద్ధి చెందుతున్న జిల్లా గా మార్పుచేసుకోవడానికి వీలుగా శాంతి భద్రతలు నెలకొల్పిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రాంసింగ్ జి. పాటిల్ ఉత్తమ సేవలకు ఈ అవార్డు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అవార్డు అర్హత సాధించిన ప్రతి ఒక్కరికి ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక







తాడ్వాయి ఎస్సైకి 'అరుదైన గౌరవం'

నవతెలంగాణ -తాడ్వాయి

నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారు లకు ఆంత్రిక్ సురక్ష సేవా పథకం-2023 ములుగు జిల్లా తాడ్వాయి ఎస్సై వెంక టేశ్వరరావుకు దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ఈ పథకానికి తెలంగాణ రాష్ట్రంలోని ములు గు జిల్లాకు చెందిన 13 మందికి ఈ అవార్డు దక్క డం గర్వకారణం. వెంకటేశ్వరరావు పోలీసు శాఖలో సేవలందిస్తూ, వామపక్ష తీవ్రవాదానికి కేంద్రంగా ఉన్న ములుగు జిల్లాలో ని తాడ్వాయి మండలాన్ని శాంతియుత మండలంగా అభివృద్ధి చేశారు. కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఏజెన్సీలోని తాడ్వాయి ఎస్సైకి అంత్రిక్ సురక్ష సేవ పథకం రావడం పట్ల మండల ప్రజలు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.



గొడుగులు పంపిణీ

నవతెలంగాణ - ములుగు

ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గేట్ కోఆర్డినేటర్ ఎస్ సుధాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ములుగులో గురువారం కంకులు అమ్ముకునే వారికి ములుగు బస్సు స్టాండ్ వద్ద ఒక్కరికి నీడనిచ్చే పెద్ద గొడుగును ములుగు ఎస్ఐ ఓంకార్ యాదవ్, వెంకటాపూర్ ఎస్ఐ తాజోద్దీన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరార్థులను,నిరుపేదలను ఆదుకోవడం లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. నిరుపేదలను ఆదుకోవడంలో లయన్స్ క్లబ్ ముందుంటుందన్నారు. ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చుంచు రమేష్, కోశాధికారి మెరుగు రమేష్, లయన్ కొండి సాంబశివ పాల్గొన్నారు.



రూ.5000 పెన్షన్ విధానం అమలు చేయాలి

- బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

నవతెలంగాణ- ములుగు

రాష్ట్ర ప్రభుత్వం వాయిద్య కళాకారులకు నెలకు రూ.5000 పెన్షన్ విధానం అమలు చేయాలని బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ ఆవరణలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి అంకుష్ అధ్యక్షతన జిల్లా బ్యాండ్ వాయిద్య కళాకారుల సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఎండి రాజా సాహెబ్‌తో కలిసి నాగరాజు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో బ్యాండ్ వాయిద్య కళాకారులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏళ్లు గడిచిన, ఎన్ని ప్రభుత్వాలు మారినా, ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు వారిని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎండి రాజా సాహెబ్ మాట్లాడుతూ వాయిద్య కళాకారులు సంఘాన్ని అన్ని జిల్లాలలో మండలాలలో విస్తరించి మండలాల వారీగా కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. బ్యాండ్ వాయిద్య కళాకారులు సంఘటితం కావాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వాల నుండి న్యాయంగా కళాకారులకు రావాలసిన సంక్షేమ పథకాలను లబ్ధి పొందే వరకు పోరాటాలు చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఎండి సుఖుర్, మండల అధ్యక్షులు ఎండి జానీ, మండల కార్యదర్శి ఆర్ చంద్రమౌళి, ఐలయ్య, గౌరవ అధ్యక్షులు పైడి బాబు, సర్వర్, అబ్దుల్, సమ్మయ్య, లక్ష్మీనర్సు, సాంబయ్య, మహేందర్, రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం

నవతెలంగాణ-తరిగొప్పుల

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలతోపాటు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జొన్నగొని హరితసుదర్శన్‌గౌడ్, అక్కరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ వీరేందర్, మరియాపురం గ్రామంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ బిరెడ్డి. జాజిరెడ్డి, అబ్దుల్లాగారం సర్పంచ్ అర్జుల రామ సంపత్ రెడ్డి లు జెండా ఆవిష్కరించారు. ఉపసర్పంచులు, కార్యదర్శులు, వార్డు సభ్యులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ప్రగతి దిశగా భూపాలపల్లి : కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రగతి దిశగా భూపాలపల్లి పయనిస్తుందని జిల్లా కలెక్టర్ బవేష్ మిశ్రా అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాలాపన చేశారు. జిల్లా అభివృద్ధిపై ప్రగతి నివేదికను వివరించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకల సంబరాల్లో జెడ్పి చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డితో కలిసి రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అంధత్వ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమం అమలవుతుందన్నారు. మహిళలకు కేసీఆర్ కిట్ల పంపిణీ ప్రారంభించి ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేలా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. ఆరోగ్య లక్ష్మి సమగ్ర బాలల సంరక్షణ పథకాలు ప్రారంభించి దివ్యాంగుల అభివృద్ధి కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా లాంటి పథకాల ద్వారా పెట్టుబడి సాయం అందజేస్తున్నట్లు చెప్పారు. మన ఊరు మనబడి, తొలి మెట్టుతో విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. దళితబంధు పథకం కింద రెండు నియోజకవర్గాల్లో ఇప్పటివరకు 151మంది లబ్ధిదారులను ఎంపిక చేసి బ్యాంకు ద్వారా వారి ఖాతాలో పది లక్షల చొప్పున 14 కోట్ల 94 లక్షల 90 వేల నిధులు జమ చేశామన్నారు. ఆయా పథకాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తిచేసి జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికను రూపొందించి అమలుకు చర్యలు చేపట్టామన్నారు.

అంబరాన్నంటిన సంబురాలు...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో 74వ గణతంత్య్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మూడు రంగుల జెండాలతో అంబేద్కర్ మైదానమంతా త్రివర్ణ శోభితమైంది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఏఎస్పీ శ్రీనివాసులు పాల్గొని విద్యార్థుల చేత గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని, ఏఎస్పీ శ్రీనివాసులు, డీఎఫ్ఎ లావణ్య, జిల్లా అడిషనల్ కలెక్టర్ టీఎస్ దివాకర వీక్షించారు.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత

జయశంకర్- భూపాలపల్లి జిల్లాలో వివిధశాఖల్లో విధులు నిర్వహిస్తూ, ఉత్తమ సేవలందించిన 276 మంది ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేస్తూ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ 276 మంది ఉత్తమ ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్, డీఎఫ్ ఓ లావణ్య ప్రశంస పత్రాలు అందజేశారు.

స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 10 మంది స్వాతంత్ర్య సమరయోధులను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్, డీఎఫ్ఓ లావణ్యలు పుష్ప గుచ్చాలు అంద జేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. జిల్లా ఎస్పీ జై సురేందర్ రెడ్డి, అదనపు ఎస్పీ శ్రీనివాసులు, అదనపు కలెక్టర్



దివాకర,జెడ్పి వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఎంపీపీ మండల లావణ్య విద్యాసాగర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో

సామాన్య ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూనే నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామనిజిల్లా ఎస్పి జె. సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాయంలో డెబ్బై నాలుగవ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, సాయుధ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎస్పి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని పేర్కొన్నారు. జిల్లా పరిధిలో నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలలో అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. మహిళల పట్ల నేర నియంత్రణకు రక్షణకు అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు తెలిపారు. అదనపు ఎస్పీ వి. శ్రీనివాసులు, భూపాలపల్లి డిఎస్పి రాములు, వర్టికల్ డిఎస్పి కిషోర్ కుమార్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి సంక్షేమ పథకాలు : కలెక్టర్

జనగామ కలెక్టరేట్ : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా సాధించుకున్న తర్వాత ఏర్పడ్డ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య స్పష్టం చేశారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి డీసీపీ సీతారాంతో కలిసి అయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ నివేదక సమర్పించారు. జిల్లాలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఇందుకు అనుగుణంగా మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం జిల్లాకు నూతనంగా మెడికల్ కాలేజీ కేటాయించిం దని, ఇందులో 100 ఎంబిబిఎస్ సీట్లు 25 సీనియర్ అసిస్టెంట్ ట్రాక్టర్లు ఉంటారని అన్నారు. జిల్లా మాత శిశు ఆరోగ్య కేంద్రంలో 24 గంటల్లోనే 35 డెలివరీలు చేసే రికార్డు నెలకొల్పామని అన్నారు. తెలంగాణ డయాగ్నస్ కేంద్రం ద్వారా గత సంవత్సరము 57257 మందికి 186224 పరీక్షలు చేశామని, మాతా శిశు ఆరోగ్య కేంద్రం రాష్ట్రంలోనే మూడో స్థానంలో ఉందని పేర్కొన్నారు. ఈ నెల 19న ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం చురుకుగా సాగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జ్ శైలజ,



సీనియర్ సివిల్ జడ్జ్ అంజనేయులు, పర్థీరాజ్, అడిషనల్ సివిల్ జడ్జి నర్మద, స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోకల జమున, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవల్లి కష్టారెడ్డి, జెడ్పిటిసి వంశీధర్ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఏ పిడి రామ్ రెడ్డి, ఆర్డీవో మధుమోహన్, టిఎస్ఓ రోజా రాణి, అధికారులు పాల్గొన్నారు.

ములుగు లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

ములుగు : 74వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బుదవారం జిల్లా కలెక్టర్ యస్ కష్ణ ఆదిత్య, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్‌తో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు బాసాని లక్ష్మీనారాయణను ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఇటీవల జిల్లా ఉద్యోగులకు నిర్వహించిన ఆటల పోటీలు గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఓఎస్డీ గౌస్ ఆలం, ఏఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్ , ఆర్డీవో రమాదేవి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో....

74 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ సిబ్బంది ద్వారా గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ జెండాను సగర్వంగా ఆవిష్కరించారు. యువత దేశానికి గర్వకారణంగా నిలవాలని, ఇందుకు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటామన్నారు. మారుమూల ఏజెన్సీ యువత సైతం అభివృద్ధి పదం పైపు నడవడం సంతోషాన్ని కలిగించిందని అన్నారు. జిల్లా ఆదివాసీలు, గొత్తి కోయల సంక్షేమం కోసం అనేక ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి బహుమతులు అందజేశారు. ములుగు భూపాలపల్లి ఓఎస్డి గౌస్ ఆలం, ఏఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్, ఏఎస్పి(కమాండెంట్) బి సదానందం, డిసిఆర్బి డిఎస్పి సుభాష్ బాబు, డిపిఓ ఆఫీస్ సూపరిండెంటెండ్ శ్రీనివాస్,స్పెషల్ బ్రాంచ్ సిఐ సార్ల రాజు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ స్వామి, ములుగు సీఐ మేకల రంజిత్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆపరేషన్, ఎంటిఓ కిరణ్, ఎస్సై బి ఓంకార్ యాదవ్, వెంకటాపూర్ ఎస్సై తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ లో...

జిల్లా పరిషత్ లో జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ గురువారం 74వ భారత దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం పై జాతీయ జెండా ఎగరవేశారు. జెడ్పి సిఈఓ ప్రసూన రాణి, జెడ్పిటిసిలు భవాని, రుద్రమదేవి పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతికి నిరంతరం కృషి : ఐటీడీఏ పీఓ

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

గిరిజనుల అభ్యున్నతి కోసం ఐటీడీఏ నిరంతరం కషి చేస్తున్నట్లు ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. 74వ గణతంత్ర్య వేడుకల్లో భాగంగా ఏటూరునానాగారం ఐటీడీఏ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం స్కౌట్ అండ్ గైడ్స్ బ్యాండ్‌తో గౌరవ వందనం సమర్పించి ఆయనను ఐటిడిఏకు సమీపాన ఉన్న కొమరం భీమ్ క్రీడ మైదానంలోకి ఆహ్వానించారు. అక్కడ జాతీయ జెండా ఎగుర వేసిన అనంతరం ఐటిడిఏ ద్వారా జరిగిన అభివద్ధి పనులను వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలోని ఐటీడీఏ పరిధి గిరిజన గ్రామాలు, గిరిజనులను మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర ఫిబ్రవరి 1 నుంచి 4వ తేదీ వరకు సాగుతుందని, భక్తుల సౌకర్యం కోసం రూ.3.20 కోట్లతో 39 రకాల పనులు చేపట్టామన్నారు. అలాగే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయన్నారు. ఇంజనీరింగ్ విభాగం ద్వారా గిరిజన భవనాలు, సబ్ సెంటర్లు, బీటీ రోడ్లు, పాఠశాలల మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రూ. 309.56 కోట్లు ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షణలో ఖర్చు చేసినట్లు పీఓ తెలిపారు. ట్రైకార్ ద్వారా 6761 యూనిట్లకు రూ. 55.64 కోట్లు మంజూరు అయ్యాయని, వీటి ద్వారా రుణాలు, స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రకతి వ్యవసాయం పెంపుదల కోసం 500ల మంది రైతులను గుర్తించి వారితో ప్రకతి వ్యవసాయం, గిరివికాసం కింద నిధులు మంజూరు చేశామన్నారు. పోడు భూముల కోసం 53450 మందికి గాను విస్తీర్ణం 1.73 లక్షల ఎకరాలకు దరఖాస్తులను స్వీకరించామన్నారు. జీసీసీ ద్వారా



అటవీ ఉత్పత్తుల సేకరణ, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, పెట్రోల్ బంక్‌లను ఏర్పాటు చేసి గిరిజనులను అభివృద్ధిలోకి తీసుకువస్తున్నట్లు వివరించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా విద్యార్థులకు క్యాష్ ప్రైజ్‌లను పీఓ అంకిత్, జెడ్పీ కోఆప్షన్ వలియాబీ అందజేశారు.ఐటీడీఏ ఏపీఓ వసంతరావు, డీడీ పోచం, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, ఏఓ దామోదరస్వామి, ఎస్ఓ రాజ్‌కుమార్, మేనేజర్ శ్రీనివాస్, పీహెచ్ఓ రమణ, ఏసీఎంఓ కోడి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

ఉమ్మడి మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాయాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. నియోజక వర్గ కేంద్రంలో 74వ గణతంత్ర వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో, మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి జీవన్, జీపీ కార్యాలయంలో ఈఓ సత్యనారాయణ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ క్రిష్ణ, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏసీపీ రఘుచందర్, సీఐ ఆలే రాఘవేందర్, శివునిపల్లి డీఎల్ పీఓ కార్యాలయంలో డీఎల్పీఓ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో జఫర్గడ్ కోట, ఖిలాషాపూర్ కోట, తాటికొండ కోట పురాతన కట్టడాలున్న నియోజకవర్గంగా పేరుపొం దిన దని అన్నారు. నియోజకవర్గ ఖ్యాతి, పురాతన చరిత్రను చెప్పడం కోసమే జనవరి 26న ఖిలాషాపూర్ కోట, ఆగస్టు-15 న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జఫర్గడ్ కోటపై,



జూన్2 న తాటికొండ కోటలో జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తామని అన్నారు. నియోజకవర్గంలోపా కోటల యొక్క ప్రాముఖ్యత, ప్రశస్తిని ప్రపంచానికి తెలియజెప్పడమే ధ్యేయమని అన్నారు. బహుజన నాయకుడు సర్ధార్ సర్వాయి పాపన్న, గొప్ప నాయకుడపి అభివర్ణించారు. అంబేద్కర్ స్ఫూర్తితో అనేక పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రభుత్వమని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీ నేతాజీ హై స్కూల్‌లో...

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజుపల్లి శ్రీ నేతాజీ హై స్కూల్ లో 74 గణతంత్ర వేడుకలను కరస్పాండెంట్ ఉడత సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పోలుసాని లక్ష్మీనరసింహరావు పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. స్థానిక సర్పంచ్ చెరుకు కుమారస్వామి, మండల అధికార ప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు మార్త శ్రీనివాస్, పులిగిల్ల సమ్మయ్య,ఉపసర్పంచ్ సైండ్ల శ్రీలత తిరుపతి, వార్డు మెంబర్లు కేశెట్టి కుమార్, గట్టు రమేష్, పట్టెం సురేష్, మార్త చిన్న శ్రీనివాస్, హఫీజ్, ప్రిన్సిపల్ సారయ్య పాల్గొన్నారు.

'బాల యేసు'లో...

నవతెలంగాణ-దేవరుప్పుల

గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని బాల యేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు మండల ప్రధాన కూడలిలో ఎన్సిసి విద్యార్థులు చేపట్టిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ముఖ్య అతిథిగా తాసిల్దార్ ఎడ్ల రవీందర్ రెడ్డి హాజరై జెండాను ఎగరవేశారు అనంతరం ఆయన మాట్లాడారు. ఇంత పెద్ద ఎత్తున బాల



యేసు యజమాన్యం చేసిన ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ ఎడ్ల రవీందర్ రెడ్డి ఎంపీపీ బసవ సావిత్రి నిర్మల, ఎంపీటీసీ మేడ కళ్యాణి పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ సన్మానించారు.



ఉపన్యాసం, వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు రమాదేవి,ఖాజా,మదన్మోహన్, మహేష్,బాబుజి చౌహాన్, శ్రీనివాస్, పాషా, మాధవి, విజయలక్ష్మిసరిత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ కళాకారుడిగా సంజీవ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రానికి చెందిన గట్టగల్ల సంజీవకు 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా కలెక్టర్ శివలింగయ్య, జాయింట్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి పటేల్ డీపీఆర్ఓ చేతుల మీదుగా ఉత్తమ కళాకారుడిగా తెలంగాణ సాంస్కతిక సారథి టీం లీడర్ గట్లగల్ల సంజీవ గురువారం ప్రశంస పత్రం అందుకున్నారు. ఇందుకు సహకరించిన డీపీఆర్ఓకు ఆయన కతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ సేవలకు అవార్డులు



నవతెలంగాణ-పాలకుర్తి

ఉపాధి హామీ పనుల అమలు తోపాటు, పల్లె ప్రగతి పనుల అమలుపట్ల ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, శాంతి భద్రతలను కాపాడటంలో ఎస్సై తాళ్ల శ్రీకాంత్, వ్యవసాయ శాఖలో ఏఈఓగా పని చేస్తున్న ముత్తినేని వెంకటేష్, పోలీస్ శాఖలో పోలీస్ కానిస్టేబుల్ నరేష్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ నీరటి కుమార్, ఎంపీడీవో కార్యాలయ అటెండర్ భూమా వెంకటయ్య ఉత్తమ అవార్డులతోపాటు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. గురువారం గణతంత్ర దినోత్సవం రోజున జనగామ కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, డిసిపి సీతాం అవార్డులు అందజేశారు.

ఏపీఓకు ప్రశంసా పత్రం



నవతెలంగాణ-కొడకండ్ల

డీఆర్డిఏ ప్రాజెక్టు పరిధి కొడకండ్ల మండల ఏపీఓ నరిగ కుమారస్వామి సేవలను ప్రభుత్వం గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ శివలింగయ్య చేతుల మీదుగా ఉత్తమ సేవలందించినందుకు ప్రశంసా పత్రం అందుకున్నారు. తోడి సిబ్బంది ఆయనను అభినందించారు.

ఆశావర్కర్‌కు ప్రశంసా పత్రం అందజేత



నవతెలంగాణ-కొడకండ్ల

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన నర్మెట్ట శారద ఆశా వర్కర్ గా ఉత్తమ సేవలను అందించినందుకు ప్రభుత్వం గుర్తించి గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎంపీడీవో సురేంద్రనాయక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. ఆమెను తోటి సిబ్బంది అభినందించారు.

ముగ్గురు ఉద్యోగులకు ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-గణపురం

మండలంలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులు ఉత్తమ అవార్డు గురువారం కలెక్టర్ భవిష్ మిశ్రా. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఉపాధి హామీ ఈసీ రాజు, చెల్పూర్ పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓ హరిచంద్ర రెడ్డి, తాహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పనిచేస్తున్న బొమ్మకంటి వెంకటేష్ అవార్డులు అందుకున్నారు. వీరికి ఆయా శాఖల అధికారులు అభినందనలు తెలిపారు.

ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాలు



నవతెలంగాణ-రేగొండ

రేగొండ తాసిల్దార్ షరీఫుద్దీన్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో సురేందర్ గౌడ్, పశు వైద్యాధికారిని మైథిలి, కానిస్టేబుల్ సునీత, సూపరింటెంట్ విజ్ఞాన్, ల్యాబ్ టెక్నీషియన్ శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ ముడుపు చిరంజీవి, డాటా ఎంట్రీ ఆపరేటర్ బెజ్జంకి సంతోష్ తదితరులు ఉత్తమ సేవలందించినందుకు ప్రశంస పత్రాలను జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అందజేశారు.

ఉద్యోగులకు అవార్డులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో ఉత్తమ సేవలను అందించినందుకు పలువురు అధికారులకు గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కలెక్టర్ భవేస్ మిశ్రా, అదనపు కలెక్టర్ దివాకర చేతులమీదుగా గురువారం ఉత్తమ ఉద్యోగులుగా పలువురు అవార్డులు అందుకున్నారు. మండల సూపరింటెండెంట్ డెంట్ శ్రీరామ మూర్తి, తాడిచెర్ల సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వల్లేంకుంట కార్యదర్శి నరేశ్, పెద్దతూండ్ల అంగన్‌వాడీ కేంద్రం-3 అన్నపూర్ణ అవార్డులు అందుకున్నారు.

108 సిబ్బందికి ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-గణపురం

మండలంలో 108 వాహనం లో పనిచేస్తున్న సిబ్బందికి ఉత్తమ అవార్డు లభించింది. బెస్ట్ పైలెట్ అవార్డు ఎండి రషీద్. జి విజయ్, ఈఎంటి నగేష్ ముగ్గురు జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

మండల ఉత్తమ అధికారులు వీరే



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రం లోని వివిధ ప్రభుత్వశాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు గురువారం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వారిలో మండల స్పెషల్ అధికారి రఘువరన్, ఎంపీడీవో ఏం శంకర్ నాయక్ సిడిపిఓ రాధిక రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి ఏం ప్రభావతి, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, డి సురేష్, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ ప్రతాప్, విద్యుత్తు సబ్ ఇంజనీర్ హసీని తదితరులు ఉన్నారు.

108 ఈఎంటి,పైలెట్‌కు ఉత్తమ అవార్డులు



నవతెలంగాణ- ములుగు

74వ రిపబ్లిక్ డే సందర్భంగా భూపాల్ పల్లి, ములుగు జిల్లాలో 108, 102 లో పనిచేస్తున్న ఈఎంటి, పైలెట్స్‌కి బెస్ట్ లైఫ్ సేవింగ్, బెస్ట్ కేంపియల్, బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఉన్న వారిని ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సెలెక్ట్ చేసి పంపించిన ఉత్తమ అవార్డులు భూపాలపల్లి కలెక్టర్, ఎమ్మెల్యే ల చేతులమీదుగా అందుకున్నారు. ఇది భూపాలపల్లి, ములుగు జిల్లాల 108,102 మేనేజర్ మెరుగు నరేష్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఇందులో సిబ్బంది ములుగు జిల్లా నుండి ఈఎంటి శివలింగ ప్రసాద్, పైలట్ ఓదెలు ఉత్తమ అవార్డు తీసుకున్నారు.


త్తమ కవి గాయకుడిగా శంకర్



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన జనగామ శంకర్ కు ఉత్తమ కవి గాయకుడిగా ఎంపికయ్యారు. 74వ గణతంత్ర దినోత్సవ శుభ సంద ర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య చేతుల మీదుగా అవార్డు ను తెలంగాణ సాంస్కృతిక సారధి జనగామ శంకర్ గురువారం అందుకున్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక







ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-వరంగల్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల మేరకే సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రం లో ప్రవేశపెడుతున్నారని చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండ భద్రకాళి బండ్ పై వరంగల్ మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 150 అడుగుల జాతీయ జెండాను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, కమిషనర్ ప్రావీణ్య, కుడా చైర్మన్ సుందర్ రాజ్ లు బుధవారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మన దేశంలోనే అమలవుతుంద న్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో అందరి హక్కులను పొందుపరిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సాధించిన తెలంగాణలో అంబేద్కర్ ఆలోచన మేరకు గత ఎనిమిదేళ్ల నుండి రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలను అమలు చేయడం తో పాటు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులైన విద్య వైద్యంపై ప్రత్యేక దష్టి సారించి ముందుకెళుతు న్నదని అన్నారు.దేశంలో ఎక్కడలేని విధంగా పోషకాలతో కూడిన పౌష్టి కాహారం, విలువలతో కూడిన విద్య ను అందించడం తో పాటు కోట్లాది రూపాయలు వెచ్చించి ఆరోగ్యవంతమైన తెలంగాణే లక్ష్యం గా ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఉన్నారు. ప్రతి కాలనీలలో ఆరోగ్యాన్ని ఆహ్లాదాన్ని పెంపొందించడానికి పిల్లలకు, పార్క్ లు,పెద్దలకు వాకింగ్ ట్రాక్స్, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేసిన ఘనత పురపాలక శాఖా మంత్రి కేటిఆర్‌కే దక్కిందని చీఫ్ విప్ కొనియా డారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఇటీవల జాతీయ భావన, దేశ భక్తి ని పెంపొందించేలా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవా లను ఘనంగా నిర్వహించుకున్నామని అన్నారు.

రాష్ట్రం ఏర్పడిన అనతి కాలంలోనే దేశంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని తెలిపారు.అనేక వినూత్న పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలిచిం దని తెలి పారు.కేవలం పక్షంరోజుల స్వల్ప కాల వ్యవధిలో 150 అడుగుల పోల్ తో 48/32 సైజ్ తో జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేసిన బల్దియా అధికారులు, నిర్వహకులకు, కాంట్రాక్టర్లను మేయర్ అభినందించారు. ఈ సందర్భం గా లయోలా పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించబడిన ప్లాస్టిక్ నిర్మూలనపై చైతన్యపరిచే నత్యం ఆహుతులను ఆలోచింప జేసింది. నత్యం ప్రదర్శన చేసిన చిన్నారులను, పాఠశాల యాజమాన్యాన్ని చీఫ్ విప్,మేయర్‌లు అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేట ర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, బల్దియా అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ కలెక్టరేట్ లో జాతీయ పతాక ఆవిష్కరణ

వరంగల్ : 74వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ డాక్టర్ బి.గోపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రదర్శన లతో అందరిని అలరించారు. జిల్లాలోని ఉత్తమ ఉద్యోగిని ఉద్యోగులకి జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్మన్ గంద్ర జ్యోతి, డిసిపి వెంకటలక్ష్మి ,అదనపు కలెక్టర్‌లు అశ్విని తానాజీ వాకడే, శ్రీవాత్స కోట చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు,సిబ్బంది వివిధ శాఖ జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కమిషనర్ ప్రావీణ్య

వరంగల్ : 74వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ లో కమిషనర్ ప్రావీణ్య మేయర్ గుండు సుధారాణీతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భారత రాజ్యాంగాన్ని అమలు చేసిన రోజని, దేశ సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామిక, లౌకిక, సమైక్యతకు, సౌభ్రాతృత్వానికి కట్టుబడి ఉన్నామని చాటేరోజని అన్నారు. రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్స్ ను పరిరక్షిస్తూ దాని ప్రకారం అధికారులందరూ పరిపాలన సాగిస్తూ చట్టాల కనుగుణంగా దేశభక్తి తో ప్రజలకు మరింతనమె రుగైన సేవలు అంధించాలని కోరారు.దేశ పౌరులం దరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమాన అవకా శాల్ని అందించడానికి పునరంకితం కావాలని అన్నారు. ఉప మేయర్ రీజ్వాన శమిమ్ మసూద్, కార్పొరేటర్లు మరుపల్ల రవి, కావేటి కవిత, ముష్క మల్ల అరుణ, బస్వరాజు శిరీష, పల్లం పద్మ, జన్ను షిబా రాణి, గుండు చందన పూర్ణచందర్, సురేష్ జోషి, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, ఉప కమిషనర్లు అనిస్ ఉర్ రషీద్, శ్రీనివాస్ రెడ్డి, జోనా, ఎస్ ఈ లు కష్ణ రావు, ప్రవీణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు కృషి చేయాలి : ఎమ్మెల్యే

కాశిబుగ్గ : భారత రాజ్యాంగాన్ని దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు మనమంతా కృషి చేయాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపునిచ్చారు. 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా మినీ వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ అండ్ సొసైటీ ఆధ్వర్యంలో ఓసిటీ లోని డిసిఎం అడ్డ వద్ద జరిగిన వేడుకల్లో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి అజరామరమని కొనియాడారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు నాగేశ్వర్ రావు, పూజారి మోహన్ రావు, ఉపాధ్యక్షులు నేతుల నరేష్, ఎస్డి అంకుష్, ప్రధాన కార్యదర్శిలు గంగుల మహేందర్, బండారి సంపత్, సహాయ కార్యదర్శి గంగాధర రాజయ్య, నీలం సంజీవయ్య, కోశాధికారులు జంగం పోశాలు, మేడి ఏకాంబరం కత్తి రాజేష్ ఆర్గనైజర్స్ గడ్డం రాజు గౌడ్, కత్తి రాజేష్, బానోతు రతన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుమనవాణి చేతుల మీదగా జాతీయ జెండాని ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1947లో బ్రిటీష్ రాజ్యం నుంచి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, దేశానికి అప్పటికి వరకు సొంత రాజ్యాంగం లేదని, భారతదేశం తన రాజ్యాంగాన్ని 26 జనవరి 1950 సంవత్సరంలో పొందిందని, ఆ రోజునుంచి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని తెలిపారు. అనంతరం భారతదేశం సార్వభౌమ రాజ్యంగా మారిందని, ఇది రిపబ్లిక్‌గా ప్రకటించారని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించి, రిపబ్లిక్ ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపెల్లి ప్రకాష్ రావు, జడ్పీటీసీ



సభ్యులు స్వప్న శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటరామనర్సయ్య, ఎంపీటీసీలు బొడ భారతి పూలు, షేక్ యాకుబ్బీ మూలాన, కుంచారపు వెంకట్ రెడ్డి, ఎంపీఓ రవి, ఏపీఎం సుధాకర్, ఏపీఓ సునీత, పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పథ్వీరాజ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, అటెండర్లు చంద్రమౌళి, రమేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : ఈ రోజు 6వ డివిజన్ వివిధ కార్యాలయాల్లో పాఠశాలలలో, కాలనీలలో నిర్వహించిన 74వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న లిస్థానిక కార్పోరేటర్ చెన్నం మధు ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులురెడ్డి రాజేశ్వర్ ,అధ్యక్షులు మడిపెల్లి సుమన్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బజ్జురి అజయ్ కుమార్,కిషోర్,ప్రదీప్,హరీష్,శ్రవణ్,రాము,కష్ణ,బాబాన్న,సర్వార్, మాజీద్, మిన్ను కుమార్,బీఆరెస్ నాయకులు మరియు కాలనీ పెద్దలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ భవన్‌లో....

హనుమకొండ చౌరస్తా : 74 వ గణతంత్ర వేడుకలను హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులునాయిని రాజేందర్ రెడ్డి గారు జాతీయ పతాకాన్నిఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగం 1950 లో ఈ రోజు నుంచి అమల్లోకి వచ్చింది. డాక్టర్ బిఆర్.అంబెద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేసి నేటికీ 74 సంవత్సరాలు అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినే టర్ నమిండ్ల శ్రీనివాస్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా, జిల్లా ఎస్.సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకష్ణ, గ్రేటర్ వరంగల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : మండల కేంద్రంలో పద్మశాలి సేవ సంఘము ఆధ్వర్యంలో 74 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు శంకరయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి పాశికంటి రమేష్ అలాగే మండల పద్మశాలి యూత్ అధ్యక్షులు గడ్డం సర్వేశం, యూత్ ప్రధాన కార్యదర్శి ఆకునూరి రమేష్ సంఘము సభ్యులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : మండలంలోని వివిధ గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి రెవెన్యూ కార్యాలయం ఎదుట డిప్యూటీ తహశీల్దార్ శివకుమార్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో భాస్కర్ వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ఏవో అఫ్జల్ మండల విద్యా వనరుల కేంద్రం ఎదుట ఎంఈఓ వెంకటేశ్వరరావు ఐకెపి కార్యాలయం ఎదుట ఏపీఎం దేవానందం పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్సై ప్రవీణ్ కుమార్ ఐ సి డి ఎస్ కార్యాలయం ఎదుట సిడిపిఓ స్వరూప ముల్కనూర్ మత్స్య సహకార సంఘం ఎదుట అధ్యక్షులు దొంతర బోయిన శ్రీకాంత్ ముల్కనూర్ మహిళా సహకార డేయిరి ఎదుట జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు.

వేలేరు : వేలేరు మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండలవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, వివిధ రాజకీయ పార్టీలు, అంబేద్కర్ సంఘాల నాయకులు జాతీయ జెండాలను గురువారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సమ్మయ్య, పోలీసు స్టేషన్ లో ఎస్సై నవీన్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ విమల, పశువైద్యశాలలో డాక్టర్ రణధీర్ రెడ్డి, పీహెచ్ సీలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్ కుమార్ లు, వివిధ రాజకీయ పార్టీలు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మరిజె నర్సిగ రావు, బీజేపీ కాట్రేవుల రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జుర్రు సంపత్, సీపీఐ నాయకుడు గంగారపు మైసయ్య, ఆటో యూనియన్ అధ్యక్షుడు సలీం మాలీక్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బొల్లంరాజు, ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాలల్లో సాంసతిక కార్యక్రమాలు చూపరులను ఆకర్షించాయి . కార్యక్రమంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పీటీసీ చాడ సరిత, వైస్ ఎంపీపీ ఆంగోతు సంపత్, కో ఆప్షన్ సభ్యులు జానీ, డిప్యూటి తహసీల్దార్ రాజు, కార్యాలయల సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్పీ, ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు టీ షర్ట్, ప్యాంట్లు పంపిణీ

వేలేరు మండలంలోని పీచర జడ్పీ, ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన రఘునాయకుల మాధవరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు రఘునా యకుల శ్రీధర్ రెడ్డి (పీచర ఉపసర్పంచ్), శ్రీకాంత్ రెడ్డి లు సూమారు 230 మందివిద్యార్థులకు టీ షర్ట్, ప్యాంట్లును గురువారం పంపిణీ చేశారు. కార్యక్ర మంలో సర్పంచ్ మ్యాక రవీందర్, ఎంపీటీసీ జల్తారి సంపత్, మండల కో ఆప్షన్ సభ్యు లు జానీ, నాయకులు సూరం రవీందర్, కనుకరాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దామెర : దామెర మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్. ఉప సర్పంచ్ ఇంగి నాగేశ్వరరావు. శనిగరపు సుధాకర్. దామెర శంకర్. దువాసి రాజేందర్ .అమ్మ రమేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల పరిధిలో చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లొ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎస్సై తోట మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కంది కష్టారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండల పరిధిలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను తహసిల్దార్ బాన్సీలాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎంపీడీవో భారతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యవసాయ శాఖ ఏవో అనిల్ కుమార్, ఏ ఈ వో స్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. గణతంత్ర వేడుకలను గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో ప్రాజెక్టు మేనేజర్ ముక్కల ఈశ్వర్ జండా ఆవిష్కరించారు. కాకతీయ ఆటో యూనియన్ అధ్యక్షుడు సిద్ధ ఉపేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

భారత రాజ్యాంగాన్ని రక్షిద్దాం

సుబేదారి : భారత రాజ్యాంగాన్ని రక్షిద్దాం అని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిఎఫ్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో రాజ్యాంగం మనువాదం అనే అంశంపై సదస్సు నిర్వహించారు.కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా హాజరైనా మంద సంపత్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో దళితులు నేటికీ అభివద్ధికి ఆమడ దూరంగా, అంటరాని వారిగా,అనేక వివక్షతలను ఎదుర్కొంటూ బ్రతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగం లోని చట్టం ముందు అందరూ సమానమే అనే భావనను నేటి మనువాద పాలకులు కులాలు మతాల పేరుతో విభజించి ప్రజల మధ్య అల్లర్లు సష్టించి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఆనాటి సమాజంలో దళితులను భూమికి ,చదువుకు, సంపదకు, ఆభరణాలకు, ఆస్తులకు ఆనాటి మనువాదులు దూరం చేస్తే, నేటి పాలకులు ఆ మనుధర్మ శాస్త్రాన్ని తూచా తప్పకుండా దళితులకు రాజ్యాంగం



కల్పించిన హక్కులు అందకుండా ద్రోహం చేస్తున్నాయని ఆవేదన వెలుబుచ్చారు. 200 సంవత్సరాల పాటు బ్రిటిష్ వారి పరాయి పాలన నుండి స్వాతంత్రం పొందిన భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో భారత రాజ్యాంగం రూపొందించబడి దేశ ప్రజలకు ఒక ఆశాదీపంగా ఆ రాజ్యాంగం అనేక హక్కులు,అవకాశాలు కల్పించింది. అలాంటి రాజ్యాంగాన్ని నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం. దాని రాజకీయ విభాగమైన బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని మార్చి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తుందని. మనుధర్మ శాస్త్రం అగ్రవర్ణాలకు మాత్రమే అవకాశం కల్పిస్తుందని. కింది కులాల వారు పై కులాల వారికి సేవలు చేసే బానిసలుగా బ్రతకాల్సి వస్తుందన్నారు. విద్య, ఉద్యోగ,ఉపాధి,భూమి,వస్తువులు. ఆభరణాలు లేకుండా అగ్రవర్ణాల వారిని చూసి ఆనందించే వారిగా మార్చుతుందని, సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతలు తలెత్తి. రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరికీ అందే విధంగా ఉండాలంటే రాజ్యాంగాన్ని రక్షించుకోవా లన్నారు. ఈ సదస్సులో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్,అర్షం రామ్ కి, రేణిగుంట్ల చందర్,ప్రజా సంఘాల నాయకులు తొట్టె మల్లేశం,కంచర్ల కుమారస్వామి. నోముల కిషోర్,పల్లకొండ శ్రీకాంత్,స్రవంతి,శ్వేత, జడ రమేష్, రాజు,యువన్,కర్ణాకర్, స్వర్ణలత. 100 మంది పైగా ప్రజలు పాల్గొన్నారు.

దామెర : 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దామెర మండల కేంద్రంలోని ఉన్నత,ప్రాథమిక కోన్నత పాఠశాలలో మరియు పులకుర్తి పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులకు బహుమతులను శ్రీరాం ఫౌండేషన్ చైర్మన్ దామెర సర్పంచ్ శ్రీ గురుజాల శ్రీరామ్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు రాజకుమార్ .గుర్రపు కుమార్ .రమేష్ .నాగరాజు దేవేందర్. రాకేష్ పాల్గొన్నారు.

బల్దియా ఉద్యోగులకు ప్రశంసపత్రాలు అందజేత

వరంగల్ : భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా బుధవారం ఉత్తమ సేవలు అందించిన బల్దియా కు చెందిన అధికారులు సిబ్బందికి హన్మకొండ, వరంగల్ కలెక్టర్ల చేతుల మీదుగా ప్రశంసపత్రాలు అందజేశారు. హన్మకొండ కలెక్టరేట్ లో పోలీస్ కమిషనర్ ఏవి రంగానాథ్, హన్మకొండ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, చేతుల మీదుగా, ఉత్తమ సేవలు అందించిన బల్దియా అధికారులు చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, ఉప కమిషనర్ జోనా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజయ్య, డ్రైవర్ రవీందర్ లకు, వరంగల్ కలెక్టరేట్ లో జిడబ్ల్యూఎంసీ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,ఈ ఈ సంజయ్ కుమార్, మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్ ప్రవీణ్ లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ గోపి, జడ్పీ చైర్మన్ గంద్రజ్యోతి, డిసిపి వెంకటలక్ష్మి ,అదనపు కలెక్టర్ లు అశ్విని తానాజీ వాకడే, శ్రీవాత్స కోట చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

శాయంపేట : శాయంపేటలో మండల పరిధిలోని గ్రామాలలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చలమల్ల రాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనివాసరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సాయి కష్ణ, చేనేత సొసైటీలో చైర్మన్ మామిడి శంకర్ లింగం, పిఎసిఎస్ లో సీఈవో రాజమోహన్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో మండలఅధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, గడ్డం రమేష్, గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఆయా గ్రామ సర్పంచులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి నందం, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

శాయంపేట : భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఉత్సవాలలో మండల కేంద్రంలోని నవోదయ పాఠశాల విద్యార్థులు మహనీయుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మామిడి పథ్వి జాతీయ జెండాను ఎగరవేయగా, చిన్నారులు చేసిన సాంస్కృతిక నత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడి అనురాధ, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలో గురువారం 74 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఒ చక్రాల సంతోష్ కుమార్, తహసీల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ కోమి అజ్మీరా,పోలీస్ స్టేషన్ లో ఎస్సై డి దేవేందర్,మోడల్ స్కూల్ లో ఇంచార్జీ ప్రిన్సిపాల్ పి.వి.గణేష్ కుమార్,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సమ్మయ్య,జెడ్పీ ఎస్ ఎస్ లో హెచ్. ఎం జలీల్,కేజిబివి లో స్పెషల్ ఆఫీసర్ మాధవి,ఐకెపి లో ఏ పి ఎం కష్ణమూర్తి,వ్యవసాయ అధికారి కార్యాలయం లో ఏ ఓ ప్రశాంత్ కుమార్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి ఉదయ్ రాజ్, పశు వైద్యశాలలో డా.వి.నరేష్,ఆయా ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ లు విశ్వజేనిత్ లో ఎర్రబెల్లి హరి కుమార్,విజ్ డం లో దేవేందర్,లయోలా హై స్కూల్ లో చంపకవల్లి,మండలం లోని చింత నెక్కొండ విజ్ఞాన భారతి లో కరస్పాండెంట్ సతీష్ కుమార్ మరియు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో లో సర్పంచ్ లు, స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణలు జరిపారు.

నల్లబెల్లి : మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో ఎంతో ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దూలం మంజుల గణతంత్ర వేడుకలలో భాగంగా త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయ్ కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై నార్లపురం రాజారామ్ త్రివర్ణ పతాక ఆవి ష్కరణ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాజారాం జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, వైస్‌ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, ఎంపీటీసీ జన్ను జయరావు బస్టాండుఆవరణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నినాదాలు చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వివిధ పాఠశాలల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో పురవీధులలో తిరుగుతూ నినాదాలు చేస్తూ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు.

ఆర్‌డిఎఫ్ రిపబ్లిక్ వేడుకల్లో ఎంపీ

పర్వతగిరి : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని కల్లెడ ఆర్డిఎఫ్ స్కూల్లో గురువారం రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన ఫీట్ ఇండియా ప్రోగ్రాంలో వరంగల్ ఎంపి పసునూరి దయాకర్, సాయి ఆర్చరీ అకాడమీ కోచ్ వర్దినేని ప్రణీత, స్కూల్ కరస్పాండెంట్ అశోక చారి, హెడ్మాస్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కీవి పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

వరంగల్ : వరంగల్ కరీమాబాదులోని కివి పాఠశాలలో 74 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ఆవరణములో జాతీయ జెండాను పాఠశాల ప్రిన్సిపాల్ దాసి సతిష్ మూర్తి జెండా ఆవిష్కరణ చేశారు.విద్యార్థినుల ఆటపాట ప్రదర్శనలు ప్రేక్షకులను ఆలకింపచేసాయి. అనంతరం పుట్టుకతో అంధుడైన చింతం రాజయ్యను కివి పాఠశాల యాజమాన్య ఆధ్వర్యంలో శాల్వాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి మాట్లాడుతూ భీమదేవరపల్లి మాణిక్యపురానికి చెందిన చింత రాజయ్య కళ్ళు లేకున్నప్పటికీ తన దైన శైలిలో మోటర్లను మరమ్మతులు చేయడంతో పాటు, నాటకాలు ప్రదర్శించడంలో గొప్ప కలను పెంపొందించుకున్నారని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్,



డైరెక్టర్ దాసిరజని తదితరులు పాల్గొన్నారు. బల్దియా పరిధి 23 వ డివిజన్ పోచం మైదాన్ కో త్తవాడ 80 ఫీట్ల రోడ్ అమరవీరుల స్తూపం లో జాతీయ జెండాను మాజీ కార్పొరేటర్ ఎలగం లీలావతి సత్యనారాయణ ఆవిష్కరించారు.

ఐనవోలు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు. ఈ కార్యక్రమంలో దేవాలయ ముఖ్య అర్చకులు మధుకర్ శర్మ, అర్చకులు నందనం, భాను ప్రసాద్ శర్మ, వేద పారాయణదారులు గట్టు పురుషోత్తమ శర్మ విక్రాంత్ వినాయక జోషి, దేవాలయ సిబ్బంది, ఒగ్గు పూజారులు పాల్గొనడం జరిగింది. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నందనం సొసైటీ కార్యాలయం ఆవరణలో సొసైటీ ఉపాధ్యక్షులు తక్కళ్లపల్లి చందర్ రావు పతాకావిస్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు వడిచర్ల శ్రీనివాస్, బొమ్మినేనిబుచ్చిరెడ్డి, బిర్రు పద్మ, పూజారి రామచంద్రం, మాదారం సంపత్ రావు, గ్రామ సర్పంచ్ యాకర మంజుల యాదగిరి, ఎంపీటీసీ జట్టబోయిన లక్ష్మీ, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు సొసైటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది. వనమాల కనపర్తి గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ పోలేపాక స్వర్ణ రవి జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెరుగు రాజేందర్, గ్రామ ఉప సర్పంచ్ రిపీక రమేష్, వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు. పున్నేల్ గ్రామం లో 74 వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో పండ్లు పంపిణీ చేసిన సర్పంచ్ కత్తి దేవేందర్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాయపురం సాంబయ్య, పిన్నింటి వేణు గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు. కొండపర్తి గ్రామంలో 74 గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్సన్. కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుండా ప్రభాకర్ గుప్త ఆధ్వర్యంలో సమితి కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి నాయకులు జాతీయ గీత ఆలాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ధారా పూర్ణ సంతోష్, కోశాధికారి గుండా నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు భువనగిరి రాజన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగమల్ల శ్యామ్ ప్రసాద్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ దేవ అరవింద్ బాబు, ఉపాధ్యక్షుడు చందా జగదీశ్వర్, నాగరాజు, వాసుదేవ్, గుండా రాము, కష్ణమూర్తి, శ్రీనివాస్, శ్రీధర్, గోపికష్ణ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో నర్సంపేట రోడ్డు డి మార్ట్ వద్ద జరిగిన గణతంత్ర వేడుకలకు సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు బాబు హాజరై జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఆర్టికల్ 43 ప్రకారం వ్యవసాయ కార్మికులకు, కార్మికులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే పని కల్పించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందపరచినప్పటికీ దాన్ని పాలకులు విస్మరిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు ఎండి మహబూబ్ పాషా, ఎస్డి బాబా, రహమతుల్లా, ముస్తఫా, అఖిల్, యాకూబ్, పర్వేజ్, తదితరులు పాల్గొన్నారు. వెంకట్రామ జంక్షన్ సమీపంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో జరిగిన గణతంత్ర వేడుకలలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ టి భాస్కర్ తో కలిసి డాక్టర్ పోలా నటరాజ్ జెండా ఆవిష్కరించారు.

ఈసందర్భంగా ఉత్తమ వైద్య సేవలు అందించిన సిబ్బందికి ప్రశంస పత్రాన్ని అందజేసి,శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో వైద్యులు రామచందర్, శ్రీనివాస్, లక్ష్మీదీపక్, శ్రీకాంత్ రెడ్డి, రామ తులసి, తదితరులు పాల్గొన్నారు. ఛాంబర్ ఆఫ్‌కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలలో అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఛాంబర్ ప్రతినిధులు చంద్రమౌళి, వేద ప్రకాష్, శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు వీరస్వామి జెండా ఆవిష్కరించారు. గ్రామ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ప్రముఖవ్యాపారవేత్త బబ్బుల వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులతో పాటు నోట్‌బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. భారత్ జాగతి వరంగల్ తూర్పు అధ్యక్షుడు పెండ్యాల సోని బాబు ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జాగతి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కోరబోయిన విజయ్ కుమార్, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇక్బాల్, పరమేశ్వర్, చందర్, తదితరులు పాల్గొన్నారు.

సుబేదారి : టీజీవో భవన్‌లో 74వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించామని టీజీవో ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్మోహన్ రావు తెలిపారు.తొలుత వరంగల్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు,దాసరి మురళిదర్ రెడ్డి,ఫణికుమార్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, టీ జీవో సభ్యులు టెంకాయాలు కొట్టగా ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్మోహన్ రావు పతాక ఆవిష్కరణ చేశారు. తదనంతరం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సీ పి రంగనాథ్ ను కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో వాసుచంద్ర, హనుమకొండ తహశీల్దార్ గణిపాక రాజ్ కుమార్, కోశాధికారులు ఈగ వెంకటేశ్వర్లు, సి. నాగ నారాయణ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పరకాల : 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం పరకాల పట్టణ కేంద్రంలో ఘనంగా ఉత్సవాలను జరిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 74వ గణతంత్ర ఉత్సవాలను పురస్కరించుకొని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమగ్ర అభివద్ధికి ఎంతో ఘనమైన రోజు అని అన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకష్ణ, వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి ,జెడ్పీటిసి మొగిలి ,అధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు ,తదితరులు పాల్గొన్నారు . మున్సిపల్ కార్యాలయంలో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ శేషు, మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకష్ణ జాతీయ జెండా ఎగరేశారు .ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగురు జైపాల్ రెడ్డి ,కౌన్సిలర్లు ,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-పెద్దవంగర



మండల కేంద్రంలోని గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠ మహేశ్వర ఆలయ నిర్మాణానికి మండల అభివద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, జెడ్పీటీసీ సభ్యులు జ్యోతిర్మయి సుధీర్, ఎంపీటీసీ శ్రీనివాస్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభు త్వం అన్ని కులాల అభివద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. గౌడ కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కషి చేస్తుందన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాము, గౌడ సంఘం మండల అధ్యక్షుడు అనపురం రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి అనపురం చంద్రమౌళి, కిషోర్, కష్ణ, నాగన్న, శ్యామ్ పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులు వీరే

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలో అత్యుత్తమ అధికారులు చెప్పిన విధంగా విధులు నిర్వహించినందుకు కలెక్టర్ శశాంక్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు ప్రశంస పత్రం అందుకున్న ఉత్తమ అధికారులు తాసిల్దార్ యోగేశ్వరరావు ఎర్రబెల్లి గూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ స్థానిక పశువైద్యాధికారి సోమ శ్రీనివాస్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎర్రబెల్లి గూడెం సొసైటీ చైర్మన్ పొనుగోటి దేవేందర్ రావు సీఈవో సుభాష్ వావిలాల ప్రభుత్వ ఉపాధ్యాయుడు దాశరధి శ్రీనివాస్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశాంత పత్రం అందుకోవడం పట్ల సంతోషంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మాపై ఉన్నంత అధికారుల ఆదేశాల మేరకు విధుల నిర్వహణలో సక్రమంగా నిర్వహించినందుకు మమ్ములను గుర్తించి ఉత్తమ అధికారులుగా ఎంపిక చేయడం పట్ల సంతోషంగా ఉందని అన్నారు బాధ్యతగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు మమ్ములను గుర్తించినందుకు పై అధికారులకు కతజ్ఞతలు తెలిపారు

మామిడి పరమాత్మ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రంలోని కీర్తిశేషులు మామిడి పరమాత్మ జన్మదిన వేడుకలు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఇదే రోజు పరమాత్మ జన్మదిన కావడంతో ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి . కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు గత సంవత్సరం కీర్తిశేషులు మామిడి పరమాత్మ గారి జన్మదినం సందర్భంగా ప్రాథమిక పాఠశాలకు 1,10,000 విలువగల విద్యార్థులు కూర్చునే బెంచీలను వారి సతీమణి, కుమారులు , కుమార్తెలు బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాంకుడోతు రాముడు, ఎస్ఎంసి ఛైర్పర్సన్ పెసరి లత , ఉపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, జయ శ్రీ,యశోద, కొండమ్మ శైనబి, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దెదించడమే లక్ష్యం



నవతెలంగాణ-గూడూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించడమే కాంగ్రెస్ ప్రధాన లక్షమని అదే దిశగా ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రజలకు వివరించాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రివ ర్యులు పోరిక బలరాం నాయకులు అన్నారు. గురువారం గూడూరు మండల కేంద్రంలో హాత్ సే హాత్ అభియాన్ జోడో యాత్రను ప్రారంభించారు ర్యాలీ నిర్వహించారు అనంతరం రాహుల్ గాంధీ సందేశాన్ని పత్రాలను చంద్రుడు ప్రాంతాలతో సంచరిస్తూ అందజేశారు.

అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల రానున్నరోజుల్లో తీవ్ర పరిణామాలు ఉండే పరిస్థితి ఉందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఖజానా ఖాళీ కావడంతో సంక్షేమ పథకాలు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి స్వార్థ ప్రయోజనాల కోసమే ముఖ్య మంత్రి కెసిఆర్ పబ్బం గడుపుతున్నారని అన్నారు రానున్న ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో గద్దె దించడమే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు కషి చేయాలని అన్నారు రాహుల్ గాంధీ జోడో యాత్ర భాగంగా దేశవ్యాప్తంగా ఈనెల 26 నుండి ఫిబ్రవరి 6 వరకు గ్రామ గ్రామాన కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ గాంధీ సందేశాన్ని ఇంటింటికి అందించే కార్యక్రమం కార్యకర్తలు చేపట్టాలన్నారు.

ఫిబ్రవరి 6 నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నుండి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాదయాత్ర ఉంటుందని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రలు విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలోగూడూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తిస్వామి,వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవపెద్ది అమరేందర్ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకులు యాకుబ్ పాషా, మండల నాయకులు బీరం శ్రీపాల్ రెడ్డి, సర్పంచ్‌లు బాలు నాయక్, రాములు నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ విజయ్, టౌన్ యూత్ అధ్యక్షులు మల్లేశం, గూడూరు ఉప సర్పంచ్ సంపత్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న తొర్రూరు : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రమైన తొర్రూరు వ్యాపార కేంద్రంగా వేగంగా అభివద్ధి చెందుతుందని, అనేక వ్యాపారాలకు ఈ ప్రాంతం అనువైనదిగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం తొర్రూర్ మున్సిపాలిటీ పద్నాలుగోవ వార్డులో కొలిపాక విద్యనాథ్, కొలిపాక వేణు, మల్లికార్జున్ రెడ్డి, రమేష్ రెడ్డి లకు చెందిన నూతన వైష్ణవి మార్బుల్, గ్రానైట్ షాప్ ను తెలంగాణ రాష్ట్ర ప ం చా య తీ రాజ్,గ్రామీణాభి వద్ధి, నీటిపారుదల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తోర్రూర్ డివిజన్ వేగంగా అభివద్ధి చెందుతుందని మంత్రి అన్నారు. తోర్రూర్ వ్యాపారానికి అనుకూల ప్రాంతం అని పేర్కొన్నారు. ఇంకా అనేక కొత్త కొత్త షాపులు ఏర్పాటు కావాలని ఆకాంక్షించారు. దీనివలన కొన్ని కుటుంబాలకు ఉపాధి అవకాశాలు ఇస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ కమిటీ నెంబర్ రామసహాయం క్రిష్ణ కిషోర్ రెడ్డి,వైస్ చైర్మన్ జింగు సురేందర్ రెడ్డి,తొర్రూర్ సిఐ సత్యనారాయణ, ఎంపీపీ చిన్న అంజయ్య, పిఏసిఎస్ చైర్మన్, వరంగల్ డిసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్ రావు, బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్,కౌన్సిలర్లు నర్శాటీ గజానందం, పేర్ల జమున జంప, తూర్పాటి సంగీత రవి, మడిపల్లి గ్రామ ఉపసర్పంచ్,ఉపసర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు నాల్గూరి రామలింగం, బొల్లం అశోక్,యూనియన్ బ్యాంక్ మేనేజర్ సూర్య, నాగరాజు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి చెందిన శ్రీనివాస్ ఇటీవల చనిపోవడంతో వారి తోటి స్నేహితులు 1991-1992 పదవతరగతి బ్యాచ్ మిత్రులందరు కలసి గురువారం మిత్రుడు నెలమర్రి శ్రీనివాస్ కుటుంబానికి రూ.40 వేలు ఆర్థిక సాయం అందజేశారు. స్నేహితుడి కుటుంబాన్ని ఆర్థిక చేయూతతో ఆదుకున్న మిత్ర బృందానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్, గిరిబాబు, దామోదర్, రమేష్, దేవదాస్, శ్రీనివాస్, నాగరాజు, వెంకన్న, శ్రీకాంత్, పాష, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

అధిష్టానం ఆదేశిస్తే పాలకుర్తి నుంచి పోటీ : పీసీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-పెద్దవంగర



రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పీసీసీ సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్ అన్నారు. మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అధ్యక్షతన గురువారం ఆయన నివాసంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర దేశ చరిత్రలో నిలుస్తుందన్నారు. ప్రజల కష్టాలను తెలుసుకోవడం కోసమే దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నాడని తెలిపారు. ప్రధాని మోడీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. హాథ్ సే హాథ్ జూడో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీని పటిష్ట చేయడం కోసం నాయకులు ఐక్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ కు బలమైన క్యాడర్ ఉందని, కార్యకర్తలు అధర్య పడవద్దని, పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ ధ్యేయంగా కార్యకర్తలు కలిసి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మెట్టు నగేష్, సర్పంచ్ జగ్గా నాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హరికష్ణ, నాయకులు పూర్ణచందర్, శ్యామ్, సీతారాం నాయక్, రంగు మురళీ, ఇస్లావత్ రవి, వేణు, రాంబాబు, సతీష్, చెరుకు సత్యం, మహేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, వినోద్ పాల్గొన్నారు.

ఎస్పీ నంద్యాల కోటి రెడ్డికి పరామర్శ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ప్రస్తుత వికారాబాద్ జిల్లా ఎస్పీ, గతంలో మానుకోట జిల్లా ఎస్పీ గా విధులు నిర్వహించిన నంద్యాల కోటి రెడ్డి తండ్రి హనుమా రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. కాగా ఎస్పీ కోటిరెడ్డిని వారి కుంటుంబ సభ్యులను వారి స్వగ్రామం సూర్యాపేట జిల్లా లోని మాధవరం గ్రామం లో పరామర్శించి, మతుడి చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళి అర్పించారు. ఈ పరామర్శ లో జిల్లా రైతు బంధు సమితి సభ్యులు రామసహాయం కిషోర్ రెడ్డి, జిల్లా డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్‌రావు, ఎంపీపీ తూర్పాటి అంజయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామ చంద్రయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, రామిని శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నామనేని శ్రీనివాస్, కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్, కర్నె జ్యోతి నాగరాజు, గుగులోతు శంకర్, పేర్ల యమునా జంప, తూర్పాటి సంగీత రవి, నరుకుటి గజానందు, బీఆర్ఎస్ యూత్ మండల నాయకులు దొంగరి ఉపేందర్, పాలిశెట్టి వాసు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి దిక్సూచి













నవతెలంగాణ-మహబూబాబాద్

భారత రాజ్యాంగం పౌరులందరికీ దిక్సూచి అని మహబూబాబాద్ సబ్ జైల్ జైలర్ మల్లెల శ్రీనివాసరావు అన్నారు. గురువారం నాడు భారత 74వ. గణతంత్ర వేడుకలను సబ్ జైలులో ఘణంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకం ఎగరేసిన అనంతరం రాజ్యాంగం గొప్పదనాన్ని వివరించారు. ఖైదీలకు మిఠాయిలు పంచా రు. ఈసందర్భంగా జైలర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం మన పరిపాలన, హక్కులు, విధులు, దేశ భవిష్యత్తు కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ రచన జరిగిందన్నారు. కులమతాలకు అతీతంగా జాతి అభ్యు న్నతేలక్ష్యంగా భారత రాజ్యాంగం నిర్మితమైందన్నారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో రాజ్యాంగంకల్పించిన విధులు పాటించి ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. ఇంకా ఈకార్యక్రమంలో జైలు అధికారులు పట్టేం భి క్షపతి, మద్దెర్ల రవీందర్, సదా నిరంజన్, ఇష్తికార్ మహ్మద్, ఖలీలుద్దీన్, సిరి ప్రసా ద్, వెంకన్న, నాగరాజు, కుమారస్వామి, పుప్పాల రాజు, చీనూరి రవి, బోడ వెంక న్న, విజయ్, మురళి, ఆరోగ్య శాఖాధికారి లక్ష్మణ్, రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్ రావు, జడ్పీ ఛైర్పర్సన్ అంగోత్ బిందు , మహబూబాబాద్ ఎంపీపీ మౌనిక, జడ్పీటీసీ ప్రియాంక , గూడూరు జడ్పీటీసీ సూచిత్ర, భారస నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి , ముత్యం వెంకన్న గౌడ్ , వార్డు కౌన్సిలర్ అర్షిక రావిష్ పంజాల శ్రీనివాస్ , మర్నేని కిరణ్ నాయకులు పాల్గొన్నారు.

పెద్దవంగర : పెద్దవంగర మండల వ్యాప్తంగా గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంక్, కార్మిక, యువజన, రైతు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, ఎస్సై ఎస్కే రియాజ్ పాషా, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఏపీఎం నరేంద్ర కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ, కేజీబీవీ ప్రత్యేక అధికారి గంగారపు స్రవంతి, ఏఈఓలు, ఏఈలు జాతీయ జెండాను ఎగురవేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు వారు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గణతంత్ర విశిష్టతను వివరించారు.

గూడూరు : 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎం.అశోక్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రోజా రాణి, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ బిక్షపతి, పోలీస్ స్టేషన్లో సిఐ యాసిన్, అటవీశాఖలో ఎఫ్ఆర్ఓ సురేష్, వ్యవసాయ శాఖలో ఏవో రాకేష్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ చల్ల లింగారెడ్డి, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ నీలోఫర్ ఆజ్మీ, ఎస్ టి ఓ కార్యాలయంలో ఎస్ టి ఓ రఫీ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సూపరింటెంట్ డాక్టర్ వీరన్న, అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి యమున, తీగలవేని పీహెచ్‌సీలో వైద్యాధికారి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కత్తి స్వామి, బిజెపి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు వాంకుడోత్ మోతిలాల్, టిఆర్ఎస్ఆధ్వర్యంలో టౌన్ అధ్యక్షులు చిదురు వెంకన్న, వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ గురుకులాలు పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలల్లో జండా ఆవిష్కరణలు చేశారు వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్ నాయక్ జడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్పూర్ వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తిస్వామి, పార్టీల నాయకులు వేరువేరుగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : మండల వ్యాప్తంగా మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. గణతంత్ర వేడుకల సందర్భంగా గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో, వాడవాడలా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని వ్యాఖ్యానించారు.రాజ్యాంగం ప్రకారమే పాలన కొనసాగుతుందని తెలిపారు.గ్రామాల్లో అభివద్ధి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు గుంటుక యాదలక్ష్మి, పోసాని పుష్పలీల సంతోష్, కాటం మల్లారెడ్డి, లకావత్ శోభన యాకూబు, పాడియా రమేష్, సరస్వతి, జాటోత్ రమేష్, సట్ల నాగలక్ష్మి, సరోజన, రావుల మమతారెడ్డి, సేగ్యం సురేఖ, హపావత్ సురేష్, విజయ్ కుమార్, బానోతు యాకమ్మ కిషన్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులుపాల్గొన్నారు.

మరిపెడ : ప్రజాస్వామ్య దేశమైన భారత దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 26 న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం ఆయన మరిపెడ మండలంలోని ప్రభుత్వ కార్యలయాల్లో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా హజరై జనగణమన ఆలపించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మరిపెడ మునిసిపల్ కార్యలయంలో మునిసిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ సింధూర రవి, ఎంపీడీవో కార్యలయంలో ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, సహకార సంఘం కార్యలయంలో పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో పిల్లి రాంప్రసాద్, ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యాధికారి డా. గుగులోత్ రవి నాయక్ జెండా ఎగురవేశారు. ఆయ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని గణతంత్ర వేడుక ప్రాధాన్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, సీడీపీవో శిరీష, వార్డు కౌన్సిలర్లు శ్రీను, రేఖ లలితా వెంకటేశ్వర్లు, మాచర్ల స్రవంతి బద్రయ్య, పానుగోతు సుజాత వెంకన్న, పద్మ కోటేష్, ఊరుగొండ శ్రీనివాస్, కిషన్, వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, హతిరాం, పరశురాములు, బయ్య భిక్షం, గందసిరి ఉపేంద్ర లింగమూర్తి, కౌసల్య గణేష్, కో ఆప్షన్లు ఉప్పల నాగేశ్వర్ రావు, మక్సూద్, ఖైరున్ హుస్సేన్, బారాసా నాయకులు ఉప్పల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బయ్యారం : గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో గురువారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. మండల తాహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చేపూరి మౌనిక, స్థానిక పోలీస్ స్టేషన్లలో సీఐ బాలాజీ, అటవీ శాఖ కార్యాలయంలో రేంజర్ సువర్చల రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో రాంజీ నాయక్, విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ పూల్ చంద్, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రాజ్ కుమార్ జాతీయ జెండాలను ఆవిష్కరించడం జరిగింది. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో, గ్రామ పంచాయితీలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ లో గాంధీ విగ్రహంవద్ద 74 గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య జాతీయ పాతాకాన్ని ఆవిష్కరించి, ఎందరో ప్రాణ త్యాగల పలితమే గణతంత్ర దినోత్సవం ఫలితం అని రాజ్యాంగం రచయిత డా.బి.ఆర్ అంబేత్కర్, మహాత్మ గాంధీకి జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, నియోజకవర్గ నాయకులు గుగులోత్ కిషన్ నాయక్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్, కోడి వీరన్న, ఎంపీటీసీ భూక్యా లక్ష్మి, సొసైటీ డైరెక్టర్ కేతమల్లు, చల్లగుండ్ల వెంకట్ నారాయణ, రామకష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్ లో ఘనంగా వేడుకలు...

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 73 సంవత్సరాలు పూర్తి చేసుకొని 74 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కులపెద్ద మందుల గణేష్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ నగర్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి, వార్డు మెంబర్ జినక రేణుక లక్ష్మణ్ చేతుల మీదుగా జాతీయజెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కాలనీ పెద్దల సహకారంతో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి విద్యార్థునులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, భోజన ప్లేట్స్ గ్లాసులు, వాటర్ బాటిల్స్, కంబాక్స్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా 1 వ వార్డ్ మెంబర్ జినక రేణుక లక్ష్మణ్ లను కుల పెద్దలందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంబేద్కర్ నగర్ వాసులు మందుల గణేష్, తుడుం వీరభద్రం, సోమవరపు రవి, గంట శ్రీనివాస్, హెచ్ రమేష్, గుండెపాక రాంబాబు, పోతరాజు రాజశేఖర్, కందిపాటి నాగరాజు, తుడుం రాజేష్, మరికంటి నరేష్, మంద వీరన్న, సోమవరపు వీరన్న, గుండెపాక సుమన్, గుండెపాక సిద్దు, ఒగ్గు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకను పురస్కరించుకొని జాతీయ జెండాను గురువారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వారి సిబ్బందితో కలిసి తాసిల్దార్ యోగేశ్వరరావు పోలీస్ స్టేషన్లో ఎస్సై పత్తిపాక జితేందర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నారాయణరావుతో కలిసి ఎంపీడీవో శేషాద్రి మయూరి మండల సమైక్య కేంద్రంలో అధ్యక్షురాలు కవితతో కలిసి ఏటీఎం సంఘ ఉపేందర్ జెడా ఆవిష్కరించారు ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ గుగులోతు రాము ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సదానందం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వంశీకష్ణ పశు వైద్యశాలలో డాక్టర్ సోమ శ్రీనివాస్ స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ తరంగిణి ఎమ్మార్ఐ యాకూబ్ పాషా ఎంపీ ఓ పార్థసారథి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కలిల అహ్మద్ మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి రహిమాన్ అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

గార్ల : గణతంత్ర దినోత్సవ వేడుక లను మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రక్షకభట నిలయంలో ఎస్సై బానోత్ వెంకన్న, మేజర్ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్,సిహెచ్ సి ఆస్పత్రిలో సూపరింటెండెంట్ టి.రాజేష్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎవో రామారావు, సొసైటి లో వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్,ఎస్సీ బాలికల, బాలుర వసతి గహాలలో వార్డెన్‌లు ముత్తమ్మ వీరన్న, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఈ.రాము, ఎంపిడివో కార్యాలయం లో ఎంపిడివో రవీందర్, ఇంజనిరింగ్,సెర్ప్ కార్యాలయాలలో డి ఇ అరవింద్ బాబు, ఎపియం సత్యనారాయణ,ఆశ్రమ పాఠశాల,బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ యం లు డి. కోటేశ్వరి,వి.పుష్ప కుమారి, ఎస్.వెంకటేశ్వర్లు,పినిరెడ్డిగూడెం, గోపాలపురం, ముల్కనూరు, పోచారం, బాలాజీ తండా, రాజు తండ, పుల్లూరు, బిఆర్ ఎస్ తండా, మద్దివంచ, బుద్దారం, చిన్న కిష్టాపురం, మర్రిగూడెం తదితర పంచాయతీ లలో అయా సర్పంచ్ లు ఎస్.జ్యోతి,బి.భారతీ,వి.జానకి రాణీ, బి.మోతీలాల్, ఆర్.శంకర్, బి.రాంబాయి,యం.జ్యోతి, బి.ప్రవళ్లిక,కె.బాబురావు, బి.కమిలి,జి.రుక్మిణీ, బి.బుజ్జి లు జెండా ఆవిష్కరణ చేశారు. నిర్మలా,సమతా,విశ్వశాంతి పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన వివిధ సంసతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ, ఎంపిటిసిలు కె.శ్రీనివాస్,యం.వెంకట్ లాల్,ఎస్.రమేష్,జి.నాగమణి,యం.సుగుణ దేవి,డి.రాజకుమారి, ఎ.ఫరేంగస్,బి.నాగరాజు,పి.సుజాత, కో-అప్షన్ సభ్యులు ఖదీర్, అధికారులు వీరన్న, కిషోర్ కుమార్, సజన్ స్వరూప్,రాజ్ కుమార్,రాజకీయ పార్టీ లు నాయకు

ఇనుగుర్తి — కేసముద్రం రూరల్ : 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నేస్తమా ఫౌండేషన్ 1995-96 ఎస్ఎస్సి బ్యాచ్ ఆధ్వర్యంలో విశ్రాంత ఆర్మీ సైనికులను ఘనంగా సన్మానించారు.ఇనుగుర్తి గ్రామ పురవీధుల గుండా వారిని ప్రత్యేక వాహనంలో ఊరేగించారు.అనంతరం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో వారిని ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలకు నేస్తమా ఫౌండేషన్ వారు 50వేల విలువగల సౌండ్ సిస్టంను బహుకరణ చేశారు . ఈ సందర్భంగా విశ్రంత సైనికులు శీలం మధుసూదన్ రెడ్డి,ఓరుగంటి శంకరయ్య, కాలసాని కేశవరెడ్డి, సంఘ సారయ్య ,సంఘ జంపయ్య ల వారి సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం గోపి, ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ ధార్ల రామ్మూర్తి, పీఈటీ కొమ్ము రాజేందర్ , నేస్తమా ఫౌండేషన్ 95-96 ఎస్ఎస్సి బ్యాచ్ సభ్యులు అశోక్, ఆకుల రాజు, కందునూరి శరత్ , రుక్కు లక్ష్మి,సింగారపు వీరన్న, కొమ్మనబోయిన వెంకన్న , బొమ్మ వెంకటేష్, కళ ,రమేష్, కోరాల నరేందర్ ,ఎర్ర దుర్గయ్య, యాకూబ్ రెడ్డి, ననుండుల నాగేశ్వరరావు ,మలిశెట్టి నరేష్ ,ముత్యాల యాకయ్య ,చొప్పరి శ్రీనివాస్ పోలోజు సుకుకుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ :నేటి యువత ప్రజలందరూ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని తహసిల్దార్ చందా నరేష్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం తహసిల్దార్ కార్యాలయంలో త్రివర్ణ ప్రతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు. నేటి సమాజంలో యువత స్వాతంత్ర ఫలితాలను సద్వినియోగం చేసుకోవాలని, సన్మార్గంలో పయనించాలని సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తహసిల్దార్ కార్యాలయం తో పాటు ఇరిగేషన్ కార్యాలయంలో డిఈ చెన్నకేశవరెడ్డి, ఏటిడిఓ కార్యాలయంలో ఏటిడిఓ భాస్కర్, ఐటిడిఎ ఇంజనీరింగ్ కార్యాలయం లో డీఈ , మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భారతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శివప్రసాద్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ దండిగ సురేష్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వజ్జ సారయ్య, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వాసం మునిందర్, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొమ్మెనబోయిన వేణు, శ్రీ ముసలమ్మ అగ్రి యూనియన్ ఆధ్వర్యంలో లెంకలపల్లి శ్రీను, యాదవ సంఘం ఆధ్వర్యంలో గద్ద అశోక్, లతోపాటు మండలంలోని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీలో సర్పంచులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : ఆరోగ్య నవ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ పిలుపునిచ్చారు. గురువారం తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 74 వ గణతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం డాక్టర్ గుండాల మురళీధర్ మాట్లాడారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మిరాజ్ కొత్తగా విధుల్లో చేరిన వైద్యులకు దశ దిశ నిర్దేశించారు. డాక్టర్ నిరంజని పల్లె దవాఖానలో కూడా ఆయుర్వేద వైద్యం ప్రాముఖ్యత తెలియచేసి రోగులకు మరింత సేవలు ఇవ్వాలని కొత్తగా చేరిన పల్లె దవాఖాన వైద్యులను కోరారు. ఈ సందర్భంగా కొత్తగా విధుల్లో చేరిన వైద్యులను సన్మా నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆరోగ్య కార్య కర్తలు,ఆశాలు పాల్గొన్నారు.

గూడూరు : గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థినిలు 74వ స్వతంత్ర వేడుకల సందర్భంగా మహబూబాబాద్ నూతన కలెక్టరేట్లో బెంస నత్యం లో ప్రథమ స్థానం నిలిచారు స్వతంత్ర వేడుకల్లో సందర్భంగా ఆయా పాఠశాలల నుండి సంస్కతిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ప్రదర్శనలో కస్తూర్బా గాంధీ పాఠశాలకు చెందిన విద్యార్థులు బైంసా నత్యం చేయడంతో కలెక్టర్ శశాంక, ఎస్పీ సతీష్ చంద్ర పవర్, చేతుల మీదుగా విద్యార్థినిలు ప్రశంస పత్రాలు అందుకున్నారు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మేడ వసంత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

బీజేపీ నాయకుల ఆరోపణలను ఖండిస్తున్నా



నవతెలంగాణ-గూడూరు

బిజెపి పార్టీ పేరుతో గిరిజన ఇతరుల వద్ద డబ్బులు వసూలు తీస్తున్నారని వస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నానని ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు బానో త్ చందుఅన్నారు. గూడూరు మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షు లు మోతిలాల్‌నాయక్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు ధారావత రాంబాబు నా యక్‌పై పరువునష్టం దావ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గూడూ రు మండల కేంద్రంలోని ఏజెన్సీ పేరుతో గిరిజనేతరుల నుండి వసూలు చేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని నాపై చేసిన ఆరోపణను రుజువు చే యాలని అసత్య ఆరోపణలు చేస్తూ నా వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా ప్రకటన లు చేయడం సరికాదన్నారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్‌గా ఎన్నికై గూడూరు గ్రామపంచాయతీ లో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఏజెన్సీ చట్టాన్ని అడ్డం పెట్టుకొని గూ డూరు మండల కేంద్రంలోని గిరిజనేతరుల నుండి అధిక మొత్తంలో అవినీతి అక్ర మాలకు పాల్పడుతూ ప్రభుత్వ అసైన్డ్ భూమిని కబ్జా చేసి రెండంతస్తుల భవనా న్ని నిర్మించి ఏజెన్సీ చట్టాన్ని ఉల్లంఘిస్తూ గతంలో మండల కేంద్రంలోని ఏజెన్సీ పేసా చట్టం ప్రకారం వైన్ షాపులు ఉండకుండా చేసిన అవినీతిపరుడికి కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసిన విషయాన్ని మర్చిపోయి నేడు నాపై విమర్శలు గుప్పించడం సరికాదని ఇది వారి విజ్ఞతకు వదిలేస్తున్నామన్నారు.

గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడిగా చెప్పుకుంటున్న రాంబాబు ఒక గిరిజన సంఘం మండల నాయకుడిపై ప్రకటనలు చేయడం చాలా విడ్డూరంగా ఉంద న్నారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు కులాల పేరుతోనే మతాల పేరుతోనే రాజ కీయాలు చేస్తూ గిరిజన జాతి ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తూ మండలంలోని గిరిజ నేతరుల వద్ద అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అక్రమ పద్ధతిలో డబ్బులు వసూలు చేస్తున్నారని అవి మరిచి గిరిజన జాతి కోసం ఏజెన్సీ చట్టాల కోసం అ హర్నిశలు కృషి చేస్తున్న నాపై అవాకులు చవాకులు పేలుస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఇప్పటికైనా తాము చేసిన ఆరోపణలు అవాస్తవమని క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో వారి అవినీతి బాగోతాన్ని ప్రజల ముందు ఉంచుతా మని హెచ్చరించారు.నేను ఎవరి వద్దనుండి అయినా బిజెపి పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే ఆధారాలతో సహా చర్చకు రావాలని అవినీతిని నిరూపించాలని లేకుం టే చట్టపరమైన చర్యకు సిద్ధం కావాలని హెచ్చరిస్తున్నాము

భాను మృతదేహానికి నేతల నివాళి



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని జగ్గుతండా గ్రామ పంచాయితీ బంజారతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి గుగులోత్ భాను(48) గురువారం ఆనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహనికి కాంగ్రెస్ పార్టీ మహబుబాబాద్ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబానికి అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎ బ్లాక్ అధ్యక్షులు యంఎ. జలిల్, నియోజకవర్గ నాయకులు, మాజీ మండల ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్, రామచంద్రు నాయక్, మండల ప్రచార కార్యదర్శి మోహన్ జీ, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జగత్రావు పేట సర్పంచ్ కారం భాస్కర్, రాంచంద్రపురం గ్రామ శాఖ అధ్యక్షుడు దూదిమెట్ల మోహన్ రావు, ఇర్సులాపురం సర్పంచ్ యాప రామక్రిష్ణ, బాలజీపేట మాజీ సర్పంచ్ లాకావత్ వెంకన్న, జగత్రావు పేట ఉప సర్పంచ్ మాళోత్ మోహన్, మధుకర్ రాజు, ప్రధ్వీ, స్థానిక నాయకులు రాంకోటి, సూర్యనారయణ, వెంకటేశ్వర్లు, రవి, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైతులు పంటల వివరాలు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కోయగూడెం గ్రామంలో గురువారం జిల్లా వ్యవసాయ అధికారి భూక్య చత్రు నాయక్ ఆన్ లైన్ లో నమోదు చేసిన 20 మంది రైతుల వివిధ పంటల వివరాలను తనిఖీ చేయడం జరిగింది. పీఎం కిసాన్ లో భాగంగా రైతుల యొక్క బ్యాంకు అకౌంట్లో ఈకేవైసీ, ఆధార్ కార్డులు లింక్ మరియు మొబైల్ నెంబర్లు సిఎస్సి సెంటర్లో కానీ మీ సేవ సెంటర్లలో ఆన్లైన్లో చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్ పాము సాగు విస్తరణ పెంచాలని ఏఈఓ లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూసమ్ మణేమ్మ, ఏఈఓ గాజుల ప్రవళిక, సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ కళలకు పూర్వ వైభవం తేవాలి



నవతెలంగాణ-చిన్నగూడూరు

గ్రామీణ కళలకు పూర్వ వైభవం తీసుకురావాలని వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిక్షపతి నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో దాశరధి కళాబందం చేత కోలాటం, నత్య ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా బిక్షపతి, టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు మాట్లాడారు. దాశరధి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు అన్నారు. ఆ మహనీయులు జన్మించిన చిన్నగూడూరు తెలంగాణ ఉద్యమానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మహిళలు ఐక్యతగా ఉంటూ తమ హక్కుల కోసం పరిరక్షించుకోవాలని అన్నారు. ప్రభుత్వం కళాకారులను గుర్తించి సంక్షేమ పథకాలు వర్తించే దిశగా ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాశరధి గ్రంథాలయ చైర్మన్ గాడిపెల్లి సత్యనారాయణ, పద్మశాలి సంఘం నాయకులు కూసుమ వెంకన్న, దాశరధి కళాబందం వ్యవస్థాపకురాలు తొట్ల వెంకటలక్ష్మి, కళాకారులు విజయ, ఉప్పలమ్మ హేమలత, గురువమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ రేషన్ డీలర్‌గా రామచందర్‌కు అవార్డు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో ఉత్తమ రేషన్ డీలర్‌గా రామ చందర్ ఎన్నికయ్యారు ఈ మేరకు గురువారం జరిగిన గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో జి ల్లా కలెక్టర్ శశాంక నుంచి అ వార్డు అందుకున్నారు ఈ కా ర్యక్రమంలో ఎస్పీ శరత్‌చంద్ర పవర్ అదనపు కలెక్టర్లు అభి లాష అభినవ్ డేవిడ్, డీఎస్ఓ నర్సింగరావు, రేషన్ డీలర్లు వెంకటనారాయణ, యాదగిరి, వెంకన్న పాల్గొన్నారు.

సర్పంచ్, కార్యదర్శులకు అభినందన



నవతెలంగాణ-మరిపెడ

మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ,ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు జెడ్పిటిసి తేజావత్ శారదా రవీందర్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గౌరవ మహబూబాబాద్ జిల్లాకలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఉత్తమ గ్రామపంచాయతీ (గిరిపురం మరిపెడ మం") సర్పంచ్ జనార్ధన్ ఉప సర్పంచ్ సుమలత సురేశ్ మరియు ఉత్తమ కార్యదర్శి లెనిన్ (బీచ్ రాజ్ పల్లి గ్రామపంచాయతీ) లను శాలువాతో సన్మానించి అభినందించారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా స్థానికులకే అవకాశం ఇవ్వాలి

మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు

నవతెలంగాణ-తొర్రూరు

కాంగ్రెస్ బలోపేతానికి సమిష్టిగా కషి చేయాల ని మాజీ డిపిసిసి సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన వేడుకలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే పాదయాత్ర కరపత్రాలను స్థానికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడా రు. భద్రాచలం నుంచి ఆదిలాబాద్ వరకు 126 రో జులపాటు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి చేస్తున్న యాత్రకు మద్దతుగా నియోజక వర్గంలో పాదయాత్ర చేస్తా మన్నారు. రేవంత్ రెడ్డి పాదయాత్ర ప్రారం భమైం దన్నారు. పాదయాత్ర చే యడం ద్వారా ప్రజలకు ద గ్గరయ్యేందుకు రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చే సుకున్నారన్నారు. ఈ యా త్ర ద్వారా రాహుల్ జోడో యాత్ర సందేశాన్ని ప్రతిగడపకు తీసుకెళ్లాలని నిర్ణ యించినట్లు తెలిపారు.దేశాన్ని కులం, మతం పేరు తో విభజనచేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు.

కుట్రను ఛేదించ డానికి దేశవ్యాప్తంగా రాహుల్ యాత్ర, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి యాత్ర చేస్తున్నారని, పేద ప్రజలకు అండగా ఉండాలని ఏఐసీసీ పిలుపుని చ్చిందన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగు తుం దని, కెసిఆర్ పాలనలో సామాన్య ప్రజలు ఇ బ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో గణ తంత్ర వేడుకలను పరేడ్ గ్రౌండ్లో నిర్వహించడం ఆన వాయితీ అని, పరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తే గవర్నర్ ఫో కస్ అవుతారనే దురుద్దేశంతో సీఎం కేసీఆర్ వ్యతిరే కించడం సరికాదన్నారు.సీఎం కేసీఆర్ పాలనలో సం క్షేమ పథకాలు సామాన్యులకు అందడం లేదని పేర్కొ న్నారు. విద్యుత్ ఏసిడి చార్జీల పేరిట అదనపు వసూ ళ్లకు పాల్పడుతున్నారని , నిత్యావసర సరుకుల ధర లు పెరిగాయని గుర్తుచేశారు. దళిత బంధు పూర్తిస్థా యిలో ఎక్కడా అందడం లేదని, రైతు బంధుతో పేద రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. కెసిఆర్ పాలనలో వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్సులు పోలీసు వాళ్ళు ఇచ్చే పరిస్థితి రావడం దారుణం అన్నారు. పాలకుర్తి ని యోజకవర్గంలో ప్రాంతేతరులు ఎమ్మెల్యేలుగా కొన సాగడంవల్ల అభివృద్ధి కుంటుపడుతుందని, పాలకుర్తి నియోజకవర్గ వనరులను ప్రాంతేతర ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారని విమర్శించారు. ఈ ప్రాంతానికి చెందిన సమర్ధులకు ఎమ్మెల్యేగాఅవకాశం కల్పించాల ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అ ధ్యక్షుడు చెవిటి సధాకర్,పట్టణ అధ్యక్షుడు సోమరాజ శేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కందాడి అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, కోటగిరి సుదర్శన్, అలువాల సోమయ్య, తాళ్లపల్లి బిక్షంగౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్ గౌడ్,నాయకులు నల్లపు వెంకన్న,రాయిపెల్లి రాజు,తండ రవిలు పాల్గొన్నారు.

గడప గడపకు హత్ సే హత్ జోడు సందేశం తీసుకువెళ్లాలి



నవతెలంగాణ-గార్ల

గడప గడపకు రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర సందేశాన్ని చేరవేసేందుకు నాయకులు, కార్య కర్తలు కృషి చేయాలని జిల్లా డిసిసి అధ్యక్షులు జెన్నా రెడ్డి భరత్ చంద్రారెడ్డి అన్నారు.అఖిల భారత కాంగ్రె స్ కమిటి,తెలంగాణ ప్రదే శ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు లు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టివిక్రమార్కల పిలు పు మేరకు మండలంలోని రాంపురం గ్రామ పంచా యితీలోని పులిగుట్ట తం డాలో గురువారం హత్ సే హత్ జోడు అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో బిఆర్ ఎస్ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నెరవేర్చే హమిలను విస్తతంగా ప్రజల్లోకి తీసుక వెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్రా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం పాకాల చెక్ డ్యాం ను పరిశీలించి చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కు ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రెండవ సారి జిల్లా అధ్యక్షుడుగా భాధ్యతలు చేపట్టాక గార్లకు వచ్చిన భరత్ చంద్రా రెడ్డి ని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎ బ్లాక్ అధ్యక్షు లు ఎంఎ జలీల్, నియోజక వర్గ నాయకులు రాంచం దర్‌నాయక్, జి.రవి, మండల అధ్యక్షులు ధనియా కుల రామారావు, ఎంపిటీసిలు మాళోత్ వెంకట్ లాల్,గుండెబోయిన నాగమణి,నాయకులు జి.శ్రీను, టి.కష్ణ,శంషాద్ బేగం, వై. రవి,జె. శ్రీను,భీముడు, బాబురావు, వినోద, గంగా, కమల, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి : ఎస్ఐ



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబాలను ఆదుకొని అండగా నిలవాలని ఎస్ఐ గంగ్రతి సతీష్ అన్నారు గురువారం మండలంలోని కంటయపాలెం గ్రామానికి చెందిన బొమ్మెర వేణు గౌడ్ 33 అనారోగ్యంతో మతి చెందడంతో మతుని కుటుంబానికి భార్య పిల్లలు మౌనిక పాప దీక్షిత బాబు దీపక్ ఉండడంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు పెద్దమనిషితో అధికారులు పత్రికా మిత్రులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు ఆర్థిక సహాయం అందించడం గర్వకారణమని అన్నారు దాతల ద్వారా రూ.36 వేలు ఆర్థిక సహాయాన్ని ఎస్ఐ అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ల శ్రీపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, మాజీ ఎంపిటిసి గోసంగి భాస్కర్, ఎర్రం రాజు, ఆవుల ఉపేందర్, తాళ్ల వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది సాయి కష్ణ, సైదులు, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ బొల్లపల్లి సారయ్య



నవతెలంగాణ-ధర్మసాగర్

మహనీయుల ఆశయాలను కొనసాగిం చాలని బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ బొల్లపల్లి సారయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాహుల్ రాయ్ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర దినోత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశం నలుమూలల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకొచ్చి నేటికి 74 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో ఆ మహనీయునీ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. అనంతరం 20మంది యువకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్ర మంలో బామ్‌సేఫ్ జిల్లా కోకన్వీనర్ ఇసంపల్లి రమేష్, బీఎస్పీ జిల్లా జనరల్ సెక్ర టరి ఒంటేరు చక్రి, జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరి కందుకూరి యువ కిషోర్,ఎక్కుర్తి గ్రామ కన్వీనర్ చిలుక కిషోర్, బొడ్డు ధనుంజయరావు, పల్లెపు శేఖర్, శ్రీనివా స్, రవి, మహేందర్, బొడ్డు విశాల్,మహేష్, రాజ్ కుమార్, బాలు, దయాకర్, విన య్, అక్షయ్, రవితేజ, ఇ.అక్షయ్,పవన, ప్రశాంత్, సతీష్, అభిషేక్, అజిత్, సు శాంత్, అన్వేష్, తరుణ్, చిన్న,అన్వేష్, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు టివి అందించిన పూర్వ విద్యార్థులు



నవతెలంగాణ- ధర్మసాగర్

మండలంలోని తాటికాయల గ్రామంలోని జెడ్పి హెచ్‌ఎస్‌కి అదే పాఠశాలలో చదివిన 2003-04 ఎస్-ఎస్‌సి ఫస్ట్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.33, 500లు విలువగల టీవీని గురువారం పాఠశాలలో జరిగిన గణతంత్ర వేడుకల్లో బహుకరించారు. వారు ఇటీవలే పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గ్రామ సర్పంచ్ పెసరు రమేష్, హైస్కూల్ ప్రధానోపాధ్యయురాలు తారాబాయి, ప్రైమరీ స్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సదానందంలను ఘనంగా శాలువాలతో సన్మానించిమెమోంటాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌సీ 2003-04 బ్యాచ్ పూర్వవిద్యార్థులను సర్పంచ్,స్కూల్ ప్రధానో పాధ్యయురాలు, గ్రామ ప్రముఖులు అభినందించారు .

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొల్లెపాక అన్నపూర్ణ ,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి ,సదానందం ,మాజీ స్కూల్ చైర్మన్ కుమార స్వామి, గ్రామా ప్రముఖులు బొల్లెపాక కుమార్ ,పెసరు బొందయ్య ,పూర్వ విద్యార్థులు భాస్క సదయ్య ,బొల్లెపాక రాజేష్ ,పెసరు సురేష్ ,సదాజ్యోతి యూత్ అధ్యక్షులు ఎర్ర రవి ,యూత్ నాయకులూ బొల్లెపాక నర్సయ్య ,ఎర్ర సంపత్ తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవం...రెపరెపలాడిన జాతీయ జెండా



నవతెంగాణ-నర్సంపేట

74వ గణతంత్ర దినోత్సవం ఊరు వాడా వీధులలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు.ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాసులు జెండా ఎగరవేశారు. ప్రతి యేట గణతంత్ర వేడుకలు ఆర్డీవో కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహించే అనవాయితీ ఉండేది. విద్యార్థుల పలు రకాల విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు చేసేవారు. ఈ వేడుకలు లేక ఆవరణం వెలవెల పోవడంతో పలువురు విస్మయం గురైయ్యారు. గణతంత్ర వేడుకల పట్ల అధికారులు ఇంతటి నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధ్యతారహితమే అవుతుందని వాఖ్యానించారు. కోర్టు ఆవణంలో న్యాయమూర్తి శిరీష, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వీ.రాంమూర్తి , ఏసీపీ సంపత్‌రావు, సీఐ పులి రమేష్, మున్సిపల్ కార్యాలయం ఎదుట కమిషనర్ నాయిని వెంకటస్వామి, జిలా ఆసుపత్రి ఎదుట సూపరిండెండెంట్ డాక్టర్ పీ.గోపాల్, మార్కెట్ కార్యాలయం ఎదుట కార్యదర్శి ప్రసాద్‌రావు, పలు ఇంజనీరింగ్ కార్యాలయాలు, విద్యా సంస్థల ఎదుట జాతీయ జెండాను ఎగరవేశారు.మిల్లర్స్ అసోసియేషన్ భవనం ఎదుట అధ్యక్షులు ఇరుకు కోటేశ్వరావు జాతీయ జెండా ఆవిష్కరించగా సీనియర్ సిటిజన్ కార్యాలయం ఎదుట అధ్యక్షులు నల్లా మనోహర్ రెడ్డి, కస్తూరిబాయి మహిళా మండలి భవనం వద్ద అధ్యక్షురాలు గుర్రపు అరుణ జాతీయ పతాకావిష్కరించారు.పద్మశాలి సంఘం కార్యాలయం ఎదుట అధ్యక్షులు రుద్రదంటప్రకాష్ జెండా ఎగరవేశారు. మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట సర్పంచ్‌లు జాతీయ జెండా ఎగరవేశారు.మహేశ్వరంలోని మథర్సా పాఠశాలలో షేక్ జావెద్ జెండా ఆవిష్కరించారు.

ఆర్డీవో కార్యాలయంలో వేడుకలు లేక వెలవెల

పరకాల : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండా స్థానిక ప్రజాప్రతినిధులు ఎగరవేశారు .వివిధ పార్టీ కార్యాలయం లలో ప ట్టణంలోని బిజెపి ,కాంగ్రెస్, బీఎస్పీ పార్టీ కార్యాలయంలో స్థానిక ప్రజా ప్రతిని ధులు జాతీయ జెండా ఎగరవేశారు అదేవిధంగా ఏసిపి కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయంలో, తహసిల్దార్ కార్యాలయంలో ,ఇరిగేషన్ కార్యాలయంలో, ప్రభు త్వ ఆసుపత్రిలో ,వ్యవసాయ మార్కెట్లో ,కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతీయజెండా ఎగురవేశారు. అదేవిధంగా మండలంలోని నాగారం ,లక్ష్మీపురం, కామరెడ్డిపల్లె,అలియాబాద్,వెల్లంపల్లి,పైడిపల్లి,మలక్పేట,వెంకటాపురం గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించు కొని సర్పంచులు, ఉప సర్పంచ్లు ,వార్డు సభ్యులు, అధికారుల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు ని ర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలలో జాతీయ జెండా ఎగురవేశారు.

సంగెం : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల రెవెన్యూ కార్యా లయంలో తహసిల్దార్ రాజేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందగట్ల కళావతి, కాట్రాపల్లి గ్రామపంచాయతీలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్‌రెడ్డి, మొండ్రాయి శ్రీరత్న విద్యాలయంలో పాఠశాల కర స్పాండెంట్ ప్రిన్సిపల్ మచ్చిక వెంకటేశ్వర్లు జెండా ఎగురవేశారు. శాఖల అధి కారులు ఆయా కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచులు గ్రామపంచాయ తీలలో జెండా ఎగురవేశారు.

హనుమకొండ చౌరస్తా : 74 వ రిపబ్లిక్ డే (గణతంత్ర దినోత్సవం) రోజు సందర్భంగా న్యూలయోలా హై స్కూల్ , కుమారిపల్లి , హనుమకొండలో హనుమకొండ జిల్లా జేఏసీ గణతంత్ర దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి కరెస్పాండంట్ , కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్ , సుప్రజ , కార్తీక్ పూలమాలవేసి , జెండా వందనం చేయడం జరిగింది .అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించడం జరిగింది. వివిధ ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది జేఏసీ సభ్యులు రాజేశ్వరరావు, నలుబాల రవికుమార్ , సంజయ్, కష్ణ వాజిద్ అలీ ,ముక్తార్ ,సుధీర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

రాజ్యాంగాన్ని అమలు పరిచడమే బీఎస్పీ లక్ష్యం

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు తేజవత్ అభినాయక్



నవతెలంగాణ-మరిపెడ

భారత రాజ్యాంగాన్ని కాపాడి, పూర్తిస్థాయిలో అమలు పరిచడమే బిఎస్పీ లక్ష్యం అని బిఎస్పీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తేజవత్ అభినాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ లొ బహుజన్ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ జినక కష్ణమూర్తి ఆధ్వర్యంలో 74వ, ఘనతంత్ర దినోత్సవం బిఎస్పీ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఎస్పీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తేజవత్ అభినాయక్ ముఖ్యఅతిధిగా పాల్గోని జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు తేజవత్ అభినాయక్,ఐనాల పరశురాములు మాట్లాడుతు మహనీయులు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సకల జనులకు ప్రాథమిక, ఆదేశిక సూత్రాలతో సమాన హక్కులను, రాజ్యాంగ ఫలాలు అందించారని వీటిని పూర్తిగా అమలుపరిచే సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో అమలుపర్చాలంటే కేవలం బహుజన్ సమాజ్ పార్టీ తోనే సాధ్యమవుతుందని జాతీయ అధ్యక్షులురాలు కుమారి మాయావతి , తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ అలుపెరగని పోరాటాలు చేస్తున్నారని ఇదే స్పూర్తితో బహుజనులు కలిసి కట్టుగా బహుజన రాజ్యాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రంలో బిఎస్పీ మండల నాయకులు ఆంగోత్ రాజునాయక్, కొండ్రు పరశురాములు, వీరన్న, భాసు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సాగర్ రియల్ ఎస్టేట్ కన్సల్టేషన్ ప్రారంభం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలో నూతనంగా సాగర్ రియల్ ఎస్టేట్ కన్సల్టేషన్ ను ప్రారంభించినట్లు సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నూతనంగా ఏర్పడిన సాగర్ ఎస్టేట్ కాన్సల్టేషన్ భూములు ప్లాట్లు ఇండ్లు అమ్మేవారు కొనేవారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు దీనికి యజమానిగా వేరుగాని మల్లేష్ ఉంటారని అతని సంప్రదించినట్లయితే మీకు ఎక్కడ ప్లాట్లు కావాలన్నా ఇల్లు కావాలన్నా అమ్మడానికి కొనడానికి సులువుగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య సుధ గాని ఉపేందర్ గంధసిరి ఉపేందర్ చట్ల యాకయ్య ఉమా గడ్డం యాలాద్రి తదితరులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



నవతెలంగాణ-గార్ల

అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స ను పొంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి సియం కేసీఆర్ భరోసా ను అందిస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని సర్పంచ్ నూనావత్ జ్యోతి, బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ లు అన్నారు.మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కొండపల్లి తులసి ఇటివల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందగా ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా సహకారంతో మంజూరు అయిన 28 వేల రూపాయల సియం రిలీఫ్ ఫండ్ చెక్ ను గురువారం బాధితురాలి కి అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మీగడ శ్రీనివాస్, పులిచింతల వీరారెడ్డి,నునావత్ నరసింహ నాయక్,గ్రామ పెద్దలు కె.శ్రీను, వి.కొండయ్య తదితరులు ఉన్నారు.

వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-గూడూరు

ఏజెన్సీ గ్రామాలలో బిజెపి పార్టీ పేరుతో గిరిజనేతర్ల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గూడూరు మండలం బిజెపి అధ్యక్షుడు వాంకుడోత్ మోతిలాల్ నాయక్, మనుకోట జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు గుగులోతు రాంబాబు నాయక్ డిమాండ్ చేశారు గురువారం మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గూడూరు మండల కేంద్రంలో ఏజెన్సీ పేరుతో గిరిజనేతరుల నుండి డబ్బులు వసూలు చేస్తు, వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్న బానోతు చందు నాయక్, కొంతమంది వ్యక్తులకు బిజెపి పార్టీకి వారికి ఎటువంటి సంబంధం లేదని ఈ మధ్యకాలంలో చాలామంది గిరిజనేతరుల నుండి బిజెపి పార్టీ, ఎమ్మెల్యే రఘునందన్ రావు పేరు చెబుతూ డబ్బులు వసూలు చేస్తూ వారిని ఇబ్బంది గురి చేస్తున్నారని. తెలిసిందని భారతీయ జనతా పార్టీ కులాల, మతాలు, వర్గాలు వర్ణాలు అని విభజించి చూడదని అన్ని వర్గాల ప్రజల అభివద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.. ఇలాంటివి మళ్లీ పునరావతం అయితే చట్టా రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరిగిన నేరుగా భారతీయ జనతా పార్టీ నాయకులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శ రసమల్ల వెంకన్న, నునావత్ సురేష్ నాయక్, అనిల్ మాదిగ, శ్రీను పాల్గొన్నారు

ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడిగా భద్రు



నవతెలంగాణ-బయ్యారం

లంబాడ హక్కుల పోరాట సమితి(ఎల్.హెచ్.పి.ఎస్) బయ్యారం మండల అధ్యక్షుడిగా గుగులోతు భద్రు నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్టు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమా నాయక్, పార్లమెంట్ ఇన్చార్జి వినోద్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిధిలోని బాలాజీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో భీమా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం బయ్యారం మండలంలో గిరిజనులకు పోడు భూములకు హక్కు పత్రాలు తక్షణమే అందజేయాలని, అదే విధంగా బయ్యారం మండల కేంద్రంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కురవి మండల కేంద్రంలో జరిగే మహబూబాబాద్ జిల్లా మూడో మహాసభలకు బయ్యారం నుండి వందలాదిగా తరలిరావాలని పిలుపనిచ్చారు. మహా సభలలో భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకొని గిరిజన హక్కుల కై పోరాటాలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు.

మండల అధ్యక్షుడు భద్రు నాయక్ మాట్లాడుతూ...తన పని విధానం గుర్తించి మండల అధ్యక్షుడిగా ప్రకటించిన జిల్లా రాష్ట్ర నాయకత్వం కతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో గిరిజన హక్కుల కోసం తన వంతు మండలం నుండి పోరాటం నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వరుణ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు శివ వర్మ నాయక్, సురేష్ నాయక్, హాచ్యానాయక్, శంకర్ నాయక్, కిషన్ నాయక్, సుమన్ నాయక్, పవణ్ నాయక్, బనోత్ మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సూక్ష్మ కళాకారులకు సర్పంచ్ సన్మానం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

74గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అమీనపురం గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు లింగాల నిఖిల్ పెన్సిల్లపై జాతీయ గీతం చెక్కిన సందర్భంగా గ్రామ సర్పంచ్ పురం రాజమని- రమేష్ ఘనంగా సన్మానించి అన్ని వేళలా తమ వంతు ప్రోత్సాహం ఉంటుందని అమీనాపురం గ్రామానికి గొప్ప పెరు తీసుకురావాలని కోరారు, ఈ కార్యక్రమంలో తరాల సంపత్ ,బాస్కర్ ,శ్రీ నివాస్ రెడ్డి కార్యదర్శి,వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు పాల్గొని అభినందిచారు.

అనునిత్యం జనపక్షం
నవతెలంగాణ
వరంగల్
హనుమకొండ
6
శుక్రవారం 27 జనవరి 2023




ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-హసన్‌పర్తి

రాజ్యాంగం అమలు జరిగితేనే భారతదేశంలోని ప్రజలందరికి మెరుగైన సేవలు అందుతాయని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 74వ గణతంత్ర్య దినోత్సవ వేడులు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట శాంతారాంకర్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆత్మచైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, నవతెలంగాణ విలేకరి కందుకూరి సంజీవ్ గౌరవ అతిథులుగా హాజరై మాట్లాడారు. ముందుగా ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు జాతీయ జెండాను గౌరవించాలన్నారు. అనంతరం కందుకూరి సంజీవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మన హక్కులతో పాటు బాధ్యతలు తెలుసుకోవాలన్నారు. భారతరాజ్యాంగం ప్రకారం పాలన కొనసాగేవిధంగా పాలకులపై ఒత్తడి తీసుకురావాలన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రతి ఒక్కరు ప్రశ్నించే స్తాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఎంచుకొని లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. ప్రిన్సిపాల్ శాంతారాంకర్ణ మాట్లాడుతూ విద్యార్థులకు కరికులం తో పాటు కోకరికులం అంశాలను బోధిస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో కృషి చేస్తూ అనేక అంశాలపై చిన్నతనం నుండే అవగాహన కల్పిస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపినారు. అనంతరం విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషాధారణలతో హాజరై, ఆటపాటలతో అలరించినారు.

ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలైన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అనంతరం ఆత్మచైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కందుకూరి సంజీవ్‌లను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జే నాగరాజు, ఏ. వెంకట్, ఎస్.పూర్ణచందర్, ఈ.ప్రవీణ్ పి.వెంకటేశ్వర్లు, అరుణ, ఎం.రాధాకుమారి, సిహెచ్.సంధ్య, ఎస్.సంధ్య, సిహెచ్.సుచిత, ఎస్.శతి, స్వప్న, దేవిక, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్లో ....

గ్రేటర్ 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామ శివారు ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్లో 74వ గణతంత్ర దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి విద్యార్థుల పరెడ్ మధ్య వందన స్వీకారం అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని జీవితంలో గొప్ప వారుగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థుల ఉపన్యాసాలు, పాటలు, నత్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ భంగిమలలో విద్యార్థులు వేసిన పిరమిడ్స్ ఎంతో ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిట్టిరెడ్డి హారిక రెడ్డి, అకాడమిక్ ఇంచార్జి డి.వాసుదేవరెడ్డి, వెంకటరెడ్డి, సారంగపాణి, సురేష్‌బాబు, రజినిపాల్ రెడ్డి, గంగా, ఏలియా, ప్రశాంత్, వెంకటేష్, వహీదా, అఫ్రీన్, శ్వేత, శ్రీనివాస్, చందు, అజయ్, చందులాల్, రేఖ తదితరులు పాల్గొన్నారు.

భీమారంలో...

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భీమారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని అధ్యక్షుడు కావటి సంపత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీబాబు మాట్లాడుతూ స్వాతంత్ర భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 26న 21 ఫిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటూ, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారు. దాదాపు 200 ఏళ్ల బ్రిటిషర్ల పాలన అనంతరం.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చినా.. 1950వ దశకంలోనే భారత్‌కు సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తణప్రాయంగా భావించి ఎందరో స్వరాజ్య పోరాటంలో సమిధులుగా మారారు భారతదేశ పౌరులందరికీ సమాన హక్కులు, బాధ్యతలు కల్పిస్తూ రూపొందించుకున్న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ శుభ దినాన్ని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు మరియు ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగాల కోటేశ్వర్, గుంజే సర్వేష్, ఎం డి అన్వర్,బోడకుంటి శ్రీను, సంగాల ఉదయకుమార్, సంగాల ప్రశాంత్, పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : వడ్డేపల్లిలో గల పింగిళి ప్రభుత్వ మహిళ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో 74వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ డాక్టర్ బత్తిని చంద్రమౌళి ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సంవత్సరము కళాశాలలో ప్రారంభమైన ఎన్సిసి క్యాడేట్ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ భారతదేశానికి సర్వసత్తాక ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత సాంఘిక ,ఆర్థిక , రాజకీయ, న్యాయం జరిగేటప్పుడు అందరికి సమాన అవకాశాలు ఇచ్చే విధంగా భావించిన వ్యక్తుల్లో ముఖ్యమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని దేశ ప్రజలందరూ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకోవాలని కోరినారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన వివిధ అభివద్ధి కార్యక్రమాలను పేర్కొంటూ ఎన్సిసి ,ఎన్ఎస్ఎస్, క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు, ఆదేవిధంగా ప్రతిభ కనబరిచిన అధ్యాపకురాళ్లను సన్మానించినారు. అధ్యాపకులు విద్యార్థులు మరియు ఎన్సిసి క్యాడేట్ల ఉద్దేశించి కళాశాల అభివద్ధికి మనందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరినాడు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుహాసిని, కంట్రోలర్ ఎగ్జామినేషన్ డాక్టర్ రామకష్ణారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పార్వతి, ఎన్సిసి కేర్ డాక్టర్ కల్పన, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, డైరెక్టర్ అశోక్ రెడ్డి, జగదీష్, అండర్ ఆఫీసర్లు జయశ్రీ దివ్యశ్రీ అవంతి బోధన ,బోధనేతర సిబ్బంది విద్యార్థులు, ఎన్సిసి క్యాడేట్లు, తదితరులు పాల్గొన్నారు.

సుబేదారి : 74వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హనుమకొండ సమీకత జిల్లా కార్యాలయాల సముదాయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవవందనం స్వీకరించారు. రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు ఇండస్ట్రీస్ జీ ఎం హరి ప్రసాద్, మెప్మా పీడీ, భద్రు నాయక్,హార్టీ కల్చర్ శ్రీనివాసరావు, సీపీవో సత్యనారాయణ రెడ్డి,సీ డి పీ వో మధురిమ, డీపిఎం అనిల్‌కుమార్, ఎఈ ఓ కమలాకర్ లకు సీపీ కలెక్టర్ ప్రశంసా పత్రాలు బహూకరించారు.స్వతంత్ర సమర యోధులకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, సీపి ఎవి రంగనాథ్,డిఆర్వో వసూచంద్ర,హనుమకొండ తహశీల్దార్ గణిపాక రాజ్‌కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని, మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో, తాసిల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి, సర్కిల్ కార్యాలయంలో సిఐ శ్రీనివాస్, పోలీస్ స్టేషన్లో ఎస్సై జక్కుల పరమేష్, ఎంపీడీవో కార్యాలయంలో తూర్పాటి సునీత, విశాల సహకార సంఘం లో సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, రైతు వేదిక వద్ద రైతుబంధు మండల కన్వీనర్ పోరెడ్డి రవీందర్‌రెడ్డి, ఆటో యూనియన్ లో అధ్యక్షులు అంబాల చేరాలు, అమాలి సంఘం, సిఐటియు, సిపిఐ నాయకులు జెండా ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. ఆల్టిట్యూడ్ పాఠశాలలో కరస్పాండెంట్ కార్తీక్ రావు జెండా ఎగరవేశారు. అనంతరం ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.

దేశభక్తి సిగ్గు పడుతుంది

చెన్నారావుపేట : భారతదేశ వ్యాప్తంగా 74 గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు.అన్ని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాల్లో సైతం వేడుకల సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేయగా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు మాత్రం జాతీయ జెండాను ఎగురవేయడం మానేశారు.నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారి పక్కన మండల కేంద్రంలో ఉన్న బ్యాంకు దగ్గర జెండా ఎగురేయకపోవడం పట్ల దేశభక్తి సిగ్గుపడుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం గురించి బ్యాంకు మేనేజర్ ను చరవాణిలో వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించలేదు.

భారత్ జెండాను మరిచిన బీజేపీ

చెన్నారావుపేట మండలవ్యాప్తంగా గణతంత్రవేడుకలు ఘనంగా జరిగాయి. కానీ భారతీయ జనతా పార్టీ నాయకులు మాత్రం భారత జాతీయ జెం డా ఎగురవేయడం మరిచిపోయారు. పొద్దున లేస్తే భారతీయ సంస్కతి, సంప్రదాయానికి పేటెంట్ అని చెప్పుకునే భాజాపా నాయకులు దేశ వ్యాప్తంగా ప్రజలు అత్యంత ఘనంగా నిర్వహించుకునే గణతంత్ర దినోత్సవాన్ని మండలంలో నిర్వహించక పోవడం పట్ల మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.భాజాపాలో ఉన్న వర్గపోరు కారణంగా మండలంలో పార్టీని పట్టించుకునే వాడు లేకపోవడంతో కనీసం గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించేవారే కరువయ్యారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి.

ఆత్మకూర్ : ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ మార్క సుమలతరజినీకర్,తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సురేష్ కుమార్,జెండా ఆవిష్కరణ చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షులు బయ్య కుమారస్వామి,సెయింట్ థెరిస్సా, స్పెక్ట్రా పాటశాలలో హెచ్ఎం జెండా ఎగురవేశారు. ఆత్మకూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బిఆర్ఎస్ నాయకులు వంగాల భగవాన్‌రెడ్డి, తల్లి సరోజనదేవి జ్ఞాపకార్థం బహుమతులు అందజేసే కార్యక్రమంలో సీఐ గణేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.







ఎందరో మహానుభావుల త్యాగఫలితమే ఈరోజు గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్నాము. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది అలాగే పిల్లలుమంచిగా చదివి గురువులు చెప్పినట్టు విని వారి యొక్క భవిష్యతును బంగారు బాటగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ అనిస్ మరియు పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ క్రిస్టీ వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ మేల్విన్ కరస్పాండెంట్ సిస్టర్ షాలిని మరియు ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ఎన్‌ఆర్‌ఐ మార్త రాజు



నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రభుత్వ పాఠశాలలోనే అర్హులైన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్య విద్య అందించడం జరుగుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాల అధిరోహించాలని వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన ఎన్నారై మార్త రాజు విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలలోభాగంగా ఏర్పాటు చేసన జాతీయ జెండాను ప్రధానోపాధ్యాయుడు సాదు రమేష్ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పేరు విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థుల బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజు మాట్లాడుతూ నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఉన్నతవిద్యను అభ్యసించి అమెరికా దేశంలో ఉద్యోగం చేస్తూ ఉన్నతస్థానంలో నిలిచినట్లు తెలిపారు. విద్యార్థులు అందరూ పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. పాఠశాల అభివృద్ధి కోసం తన సహకారం ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల విద్యార్థుల కోసం దాత మేడిశెట్టి లక్ష్మీనారాయణ (టీచర్) కుమారుడు మేడిషెట్టి రాజ్‌కుమార్ సహకారంతో బిఆర్ఎస్ మూడో డివిజన్ అధ్యక్షుడు సుధాకర్, కోదాటి దేవేందర్‌రావుల చేతుల మీదుగా ట్రై, బెల్ట్ విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మార్త సారంగపాణి, ప్రైమరీ పాఠశాల ఎస్ఎంసి ఛైర్మెన్ బాల్య రమేష్ , ఉపాధ్యాయురాలు రాజకుమారి, భ్యూలాహ్, అనిత, సుమన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జక్కి శ్రీకాంత్‌ను సన్మానించిన కలెక్టర్



నవతెలంగాణ-వర్ధన్నపేట

వరంగల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగినటువంటి 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో జాతీయ యువ పురస్కారాన్ని సాధించిన జక్కి శ్రీకాంత్ జాతీయ యువ పురస్కార గ్రహీత ను వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. జక్కి శ్రీకాంత్ చేసిన సేవలు తనని జాతీయస్థాయిలో నిలబెట్టాయని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని అన్నారు . యువత జక్కి శ్రీకాంత్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం సన్మాన గ్రహీత జాతీయ యువపురస్కార గ్రహిత జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ సామాజిక సేవలో దేశంలో అత్యున్నత పురస్కారం రావడం చాలా సంతోషకరమని ఈ అవార్డు నాకు ఎంతగానో ప్రోత్సాహం అందిస్తుందని భవిష్యత్ లో సామాజిక సేవలో ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్లు పాల్గొన్నారు.

దాతల సహకారంతోనే పేదలకు మేలు : ఎస్ఐ



నవతెలంగాణ-హసన్‌పర్తి

దాతల సహకారంతోనే పేదలకు మేలు జరుగుతుందని ఎస్సై భరత్‌కుమార్ అన్నారు. మండలంలోని సీతంపేటలో రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకొని హెల్పింగ్ సొసైటీ గౌరవ అధ్యక్షుడు మేక రమణారెడ్డి 22వ వర్ధంతి సందర్భంగా 15 మంది పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రమణారెడ్డి సేవలను ఎస్సై భరత్ అభినందించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు వేడుకలు లేదా ఇతర వేడుకలను పురస్కరించుకొని పేదలకు ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనగాం శరత్‌కుమార్, హెల్పింగ్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్ చేతుల మీదుగా యుగందర్‌కు ప్రశంసా పత్రం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రం హసన్‌పర్తి కేంద్రంగా 108 అంబులెన్స్ ఫస్ట్ రెస్పాండర్ యుగందర్‌కు ఉత్తమ సేవా అవార్డు లభించింది. ఈ సందర్భంగా రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీహన్మంతు, వరంగల్ నగర పోలీసు కమిషనర్ సీవీ.రంగనాథ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రస్తుతం యుగందర్ మూడు పర్యాయాలుగా ఉత్తమ సేవా అవార్డును అందుకోవడం పట్ల 108 సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

టీఎస్ఆర్ఎస్ విద్యార్థినీకి జాతీయ స్థాయిలో బంగారు పతకం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలో కిట్స్ క్రాసు రోడ్డులోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయం హసన్‌పర్తి విద్యార్థినీ ఎ.శ్రీజ విజయవాడలో జరిగిన నేషనల్ సౌత్ జోన్ షటింగ్ బాల్ సీనియర్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు కమలకుమారి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన విద్యార్థిని అభినందన సభలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు విజయవాడలో జరిగిన సీనియర్ సౌత్ జోన్ షటింగ్‌బాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి జాతీయ స్థాయిలో బంగారు పతకాన్ని సాధించడం అభినందనీయమన్నారు. శ్రీజ అంతర్జాతీయ స్థాయిలో రాణించి మరిన్ని పతకాలు సాధించాలని ఆ కాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రాజకుమారి, జ్యోతి, స్వజని, క్రిష్ణవేణి, అరుణ, స్వేత, సుధా భార్గవి, స్వర్ణముఖి, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని వివిధ గ్రామాల లో వాడవాడల 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు కుల సంఘాలు ప్రైవేటు విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు. 74వ ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వర్ధన్నపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఆటో యూనియన్, మేస్త్రి సంఘల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ పౌరులందరికీ సమాన హక్కులు, బాధ్యతలు కల్పిస్తూ రూపొందించుకున్న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ శుభ దినాన్ని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జడ్పిటీసి, మున్సిపల్ చైర్మన్,మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో...

రిపబ్లిక్ డే వేడుకలో భాగంగా గురువారం వర్ధన్నపేట పురపాలక సంఘం నందు చైర్ పర్సన్ .అంగోతు అరుణ ఆధ్వర్యములో కమీషనర్ గోడిసెల రవీందర్ చేతుల మీదుగా జాతీయ జెండా ఎగరవేసి గీతాలపన చేయడం జరిగింది. అనంతరం స్వతంత్ర సమారయోధుడికి సన్మానం చేయడం జరిగింది. మున్సిపల్ సిబ్బందికి నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలెందర్ రెడ్డి , వార్డు కౌన్సిలర్లు, ఆశ వర్కరులు రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయంలో..

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను తాసిల్దార్ రవిచంద్ర రెడ్డి ఆవిష్కరించారు, మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎంపీడీవో రాజ్యలక్ష్మి ఆవిష్కరించారు. వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఏసీపి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐ సదన్ కుమార్, ఎస్సై రామారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆసుపత్రి సూపర్డెంట్ నరసింహ స్వామి ఆవిష్కరించారు. గ్రామలలో యువజన సంఘాలు కుల సంఘాలు ఉత్సాహంగా ముందుకు వచ్చి జాతీయ జెండాల ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.











రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...

నవతెలంగాణ-జనగామ

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జనగామ జిల్లా కేంద్రంలోపాటు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ శివలింగయ్య జాతీయ జెండా ఆవిష్క రించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో సీఈవో వసంత జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీ చైర్మన్ పాకాల సంపత్ రెడ్డి, ఎంపీపీ మేకల కళింగరాజు జెడ్పిటిసి దీపిక, జిల్లా పరిషత్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు. అలాగే జనగామ జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా జడ్జ్ కే శైలజ జాతీయ జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. సీనియర్ సివిల్ జడ్జి పి.ఆంజనేయులు, జూనియర్ సివిల్ జడ్జ పధ్వీరాజ్ డిటి, అడిషనల్ సివిల్ జడ్జ్ నర్మద, న్యాయవాదులు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జిల్లా కేంద్ర గ్రంధాలయ ఆవరణలో సంస్థ అధ్యక్షులు ఏడవెల్లి క్రిష్టా రెడ్డి పాల్గొని పతాక ఆవిష్కరణ చేశారు. గ్రంధాలయ సంస్థ సభ్యుడు దామెర రవి కుమార్ గారు అడ్వకేట్ పజ్జులు,బిక్షపతి లైబ్రేరియన్ కష్ణ , గ్రంధాలయ సిబ్బంది మరియు ఇతర పాఠకులు పాల్గొన్నారు. అలాగే జనగామ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రజిత జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పాలకుర్తి : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, ఎంపీడీవో కార్యాలయం ముందు వనపర్తి అశోక్ కుమార్, పోలీస్ స్టేషన్ లో సిఐ దేవనపల్లి విశ్వేశ్వర్, పాలకుర్తి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈవో నండూరి రజిని కుమారి, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి లింగమూర్తి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, బిసి బాలుర వసతి గహంలో సంక్షేమ అధికారి వడ్లకొండ కష్ణమూర్తి, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ అనుముల లక్ష్మి, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ప్రత్యేక అధికారి బైరపాక నవీన, ఐలమ్మ మార్కెట్లో మార్కెట్ కార్యదర్శి జీవన్ కుమార్, పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి శశాంక్ రెడ్డి, ట్రాన్స్కో కార్యాలయంలో ఏడిఏ శ్రీధర్ రావు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ అజ్మీర పరుశురాం నాయక్, పాలకుర్తి, తొర్రూర్ సొసైటీ కార్యాలయాల ముందు సీఈవోలు సత్యనారాయణ రెడ్డి, మాసంపల్లి రణధీర్ , లతోపాటు స్వచ్ఛంద సంస్థలు, ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో బొనగిరి కష్ణమూర్తి, మహేందర్, ప్రసాద్, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు, జక్కుల రవీందర్, నరేందర్ రెడ్డి లతోపాటు మండలంలోని ప్రభుత్వ ఉన్నత ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీల ముందు పంచాయతీ కార్యదర్శులు, రైతు వేదికల ముందు ఏ ఈ ఓ లు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు.ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, ఎస్సై తాళ్ల శ్రీకాంత్, పాలకుర్తి, తొర్రూర్ సొసైటీల చైర్మన్లు బొబ్బల అశోక్ రెడ్డి, గోనే మైసి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, వైద్యాధికారులు హరికష్ణ రెడ్డి, అర్చన, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ లు కారుపోతుల వేణు, పాల్గొన్నారు.

నర్మెట్ట : నర్మెట్ట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో ఎంపిడిఓ కజమొడింద్దిన్ తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో బైరెడ్డి రాజేష్ రెడ్డి పోలీస్ స్టేషన్లో సీఐ పాటి నాగబాబు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద టీ బీ అర్ ఎస్ పార్టీ నర్మెట్ట మండల అధ్యక్షులు చింతా కింది సురేష్ కాంగ్రెస్ గద్దె దగ్గర కాంగ్రెస్ నర్మెట్ట బిజెపి మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్. జాతీయ జండా ఆవిష్కరణ చేశారు. ఎంపీపీ తెజవత్ గోవర్ధన్, జెడ్పీటీసీ మాలోతు శ్రీనువాస్, జెడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండి గౌస్ టిఆర్ఎస్ మండలాల్లో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అమెడాపు కమలాకర్ రెడ్డి , మాజీ టీ ఆర్ ఎస్ మండల సుధాకర్. కల్యాణం మురళి, ఆపార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొడకండ్ల : తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ చంద్రమోహన్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేంద్రనాయక్ పోలీస్ స్టేషన్లో ఎస్సై కొమురెల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ పేరం రాము కోపరేట్ కార్యాలయంలో చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి తో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ విఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ తోపాటు వివిధ కుల సంఘాల అధ్యక్షులు యువజన సంఘాల అధ్యక్షులు గురువారం మువ్వన్నెల జెండా ఎగరవేశారు.

మంగపేట : రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఏ.శ్రీనివాసులు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కర్నాటి శ్రీధర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై తాహెర్ బాబా, ప్రభుత్వ జూనియర్ కాళాశాలలో ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ లకావత్ రాజేష్ కుమార్, ఫారెస్టు రేంజి కార్యాలయంలో రేంజర్ షకిల్ పాషా, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్యుడు నరేష్, రైతు సేవా సహకార సంఘంలో చైర్మన్ తోట రమేష్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు బసారికారి హరికష్ణ, కస్తూరిబాయి మహిళా మండలిలో అధ్యక్షురాలు కొమరగిరి సామ్రాజ్యం, వర్తక సంఘంలో కేశవరావు, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పొడదెం మేనక, మండలంలోని 25 గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు, రాజుపేట సెంటర్ లో శ్రీరామకష్ణ సేవా ట్రస్టు అధ్యక్షుడు బాడిశ నాగ రమేష్ లు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

గోవిందరావుపేట : మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అల్లం రాజకుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్ సుకుమార్ ,డాక్టర్ మధు, పసర పోలీస్ స్టేషన్లో సీఐ శంకర్, ప్రాథమిక సహకార బ్యాంకులో చైర్మన్ పొన్నాల ఎల్లారెడ్డి, పశు వైద్య కేంద్రంలో డాక్టర్ రాజశేఖర్ వయా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచులు పార్టీ కార్యాలయాల్లో మండల పార్టీ అధ్యక్షులు నూతనంగా వెలిసిన పసర సుందరయ్య గుడిసెవాసుల కాలనీలో సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో పాఠశాలలు కాలేజీల్లో జాతీయ జెండాలను ఎగరవేశారు.

తాడ్వాయి : స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకటేశ్వరరావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, మండల కేంద్ర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డిఎంహెచ్వో కోరం డాక్టర్ క్రాంతి కుమార్, ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ మల్లీశ్వరి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో జెసింగ్, ఐకెపి కార్యాలయంలో ఏపీవో లక్ష్మీ దుర్గ, తాడ్వాయి గ్రామపంచాయతీలో సర్పంచ్ ఇర్ప సునిల్ దొర, బయ్యక్కపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ గుర్రం రమ సమ్మిరెడ్డి, కాటాపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ కామారం గ్రామపంచాయతీలో సర్పంచ్ రేగ కళ్యాణి, లింగాల గ్రామపంచాయతీలో సర్పంచ్ ఊకే మౌనిక, మేడారంలో సర్పంచ్ చిడం బాబురావు, మిగతా అన్ని గ్రామపంచాయతీలలో సర్పంచులు, మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండగల మల్లయ్య, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల అధ్యక్షు జాలపు అనంతరెడ్డి, జాతీయ జెండాలను ఎగరవేసి, గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కో ఆప్షన్ సభ్యులు దిలావర్ ఖాన్, ఎంపీటీసీలు మేడిశెట్టి జయమ్మ, మొగిలిపల్లి రవీందర్, రైతు సమన్వయ కమిటీ నాయకులు దిడ్డి మోహన్ రావు, జీసీసీ డైరెక్టర్ పులుసం పురుషోత్తం, మాజీ ఎంపిటిసి దానక నరసింహారావు, మాజీ మండల అధ్యక్షుడు బండారి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు బొల్లు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

ములుగు : ప్రజలకు ప్రాథమిక హక్కులు కల్పిస్తూ రక్షణగా నిలిచిన భారత రాజ్యాంగంతో భారతదేశం స్వేచ్ఛ సమానత్వానికి ప్రతీకగా నిలిచిందని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ములుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తస్లీమా జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. కార్యాలయ సిబ్బంది, తదితరుల పాల్గొన్నారు.

గణపురం: కేటీపీపి లో సిఈ సిద్దయ్య. సొసైటీ చైర్మన్ లు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి. గండ్ర సత్యనారాయణ రెడ్డి. తాసిల్దార్ కార్యాలయంలో సతీష్ కుమార్. ఎంపీడీవో అరుంధతి. సర్పంచులు సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, నడిపెల్లి మధుసూదన్ రావు. పొట్ల నగేష్. మమత సుధాకర్. మామిడి రవి. గండ్ర ఆగం రావు. కుమారస్వామి. ఐలోని శశిరేఖ రామచంద్రారెడ్డి. భద్రయ్య మానస శ్రీనివాస్. బిఅర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పోలుసాని లక్ష్మీనరసింహారావు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రేపాక రాజేందర్. ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కూతురు రమణ .అంబేద్కర్ భవన్ లొ తిక్క సంపత్. ఉప సర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్,ఎంపీటీసీ మోటపోతుల. శివ శంకర్ గౌడ్, తదితరులు జండా ఆవిష్కరించారు

మహాదేవపూర్ : మహాదేవపూర్ గ్రామ పంచాయతీలో గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ను సర్పంచ్ శ్రీపతిబాపు ఆవిష్కరించారు. అనంతరం ఆదివాసీ అటవీ బిడ్డల ఆవాసమైన పిల్లకొమ్మల్లో అమృత్ సరోవర్ మిషన్ జలాశయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. నీటి పారుదల జలవనరుల అభివృద్ధికి అడవుల్లో అమత్ సరోవర్ జలాశయాలను నిర్మించడం జరుగుతుందని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్,గ్రామ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి,వ్యవసాయ సహకార సంఘం ఛైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి,వార్డు సభ్యులు,స్థాయి సంఘాల చైర్మన్లు, పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా..

మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ శంకర్,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ నాయక్,పోలీస్ స్టేషన్ లో సిఐ కిరణ్, ఎస్ఐ రాజ్‌కుమార్, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ చంద్రశేఖర్, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి,ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు కాట్రేవుల లచయ్య యాదవ్,సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ రాధికా రెడ్డి,ఎస్ టి ఓ కార్యాలయంలో ఎస్టీఓ జీవం రెడ్డి, జూనియర్,డిగ్రీ కళాశాలలో నర్సయ్య,రహ్మాత్ ఖానమ్, అటవీ శాఖ కార్యాలయంలో ఎఫ్ డి ఓ వజ్రా రెడ్డి,ఎఫ్ ఆర్ ఓ కమల,గ్రీన్ వుడ్ పాఠశాలలో శ్రీనివాస్ రెడ్డి,గుడ్ మార్నింగ్ పాఠశాలలో ఎంఎం శశి,కాంగ్రెస్ కార్యా లయంలో అక్బర్ ఖాన్,బి ఆర్ ఎస్ కార్యాలయంలో లింగంపెల్లి శ్రీనివాస రావు,బిజెపి కార్యాలయంలో శ్రీమన్నారాయణ, జండా ఆవిష్కరించారు.ఎంపిపి రాణి బాయి రామారావు, జడ్పిటిసి గుండాల అరుణ శ్రీనివాస్, అధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

రైజింగ్ స్టార్ ఇంగ్లలీష్ మీడియం లో

మహదేవపూర్ మండల కేంద్రంలోని రైజింగ్ స్టార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించామని ప్రధానోపాధ్యాయురాలు మంజులా రెడ్డి తెలిపారు.

ఝూన్సీ లక్ష్మీ భాయి మండల సమాఖ్య లో

ఝూన్సీ లక్ష్మీ భాయి మండల సమాఖ్య లో గురువారం జరిగిన గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపిపి రాణిభాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ , ఎమ్ఎస్ అధ్యక్షులు స్వప్న, తాహిసిల్దార్, ఎంపీడీఓ ఆధ్వర్యంలో మెమోంటోలు బహుకరించారు. ఉత్తమ విఓఎలుగా ఉల్లి రాజేశ్వరి, రుహిమున్నీసా జాడి శ్రీశైలండ, లింగంపల్లి దేవిక, కారు గౌరి దేవి , తోట శ్యామల, బొగ్గుల శ్రీదేవి ఎంపికయ్యారు. ఏపీవోఓ రవీందర్, వీఓ ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

రేగొండ : మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై నని గంటి శ్రీకాంత్ రెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ షరీఫ్ ఉద్దీన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సురేందర్ గౌడ్ మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. రేగొండ బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు అంకం రాజేందర్, గోరుకొత్తపల్లి మండలంలో మండల అధ్యక్షులు మటిక సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, బిజెపి మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, రేగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఏడు నూతల నిషేధ రెడ్డి జాతీయజెండాను ఎగరవేసి గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి పిఎసిఎస్ చైర్మన్ విజన్ రావు, వైస్ చైర్మన్ పాపిరెడ్డి, ఎంపీటీసీలు మైస సుమలత బిక్షపతి శ్రీధర్ గౌడ్ ప్రతాపరెడ్డి టిఆర్ఎస్ నాయకులు ఉమేష్ గౌడ్ రేగొండ టౌన్ అధ్యక్షులు కోలప్రక బిక్షపతి నాయకులు చంద్రారెడ్డి, రజినీకాంత్ రమేష్ దామోదర్ పట్టెం శంకర్ సమ్మయ్య శ్రీకాంత్ నరేష్ అంజి తదితరులు పాల్గొన్నారు.

మల్హర్ రావు : మండల కేంద్రమైన తాడిచెర్లలోని తహశీల్దార్, మండల పరిషత్, కొయ్యూర్ పోలీస్ స్టేషన్,పిఏసిఎస్ కార్యాలయం,అన్ని గ్రామ పంచాయతీల్లో, ప్రభుత్వ జూనియర్ కళాశాల,ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలలు, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఎంపిపి మల్హర్ రావు, తహశీల్దార్ శ్రీనివాస్,ఎంపిడిఓ నరసింహమూర్తి, సర్పంచ్ లు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

కాటారం : 74 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషదారణలతో ర్యాలీ నిర్వహించారు. కాటారం పోలీస్ స్టేషన్లో సబ్ డివిజనల్ అధికారి జి రామ్ మోహన్ రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జివాకర్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి, గ్రామ పంచాయతీలో సర్పంచ్ తోట రాదమ్మ,, , కాంగ్రెస్ కార్యాలయంలో వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు తోట జనార్ధన్, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రిన్సిపాల్ జాతీయ జెండా ఎగరవేశారు.

చిట్యాల : మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సమ్మయ్య ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామయ్య స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ పులి వెంకట్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు టిఆర్ఎస్ ఆరేపల్లి మల్లయ్య బిజెపి బుర్ర వెంకటేష్ గౌడ్ ప్రెస్ క్లబ్ కట్కూరి మొగిలి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు ఎంపీపీ వినోద్ వీరారెడ్డి ఎంపీటీసీ కటుకూరి పద్మా నరేందర్ ఇంచార్జ్ సర్పంచి పూర్ణచందర్రావు తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎడ్ల రవీందర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తాటి సురేష్ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు తీగలు దయాకర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కష్ణమూర్తి గౌడ్ వివిధ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలు ఎగురవేశారు.

లింగాల గణపురం : తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అంజయ్య ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీవో మల్లికార్జున్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ప్రవీణ్ పశువైద్యశాలలో డాక్టర్ అనిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కరుణాకర్ రాజు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్ యువసేన అధ్యక్షుడు రమేష్ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ తిరుమలయ్య మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ పుష్పకుమారి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో అన్నపూర్ణ ప్రభుత్వ పాఠశాలలో పద్మ మార్త విద్యుత్























కార్యాలయంలో ఏఈ శంకరయ్య పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ శ్రీశైలం లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) నాయకులపై కేసు నమోదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

పట్టేదారు భూమిలో అక్రమంగా గుడిసెలు వేసినందుకు పుల్యాల కష్టారెడ్డి ఫిర్యాదు మేరకు సీపీఐ(ఎం) నాయకులపై నోటీసు జారీ చేసినట్లు ఎస్సై కరుణాకర్ రావు తెలిపారు. గురువారం మండలంలోని పసర పోలీస్ స్టేషన్లో నాయకులపై రెండవసారి కేసు నమోదు అయినట్లు తెలిపారు. ఈ విషయమై ఎస్ఐ సిహెచ్ కరుణాకర్ రావును వివరణ కోరగా పట్టేదారు పుల్యాల కష్టారెడ్డి ఫిర్యాదు మేరక ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, నాయకులు తీగల ఆదిరెడ్డి చిట్టిబాబులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. గతంలో కూడా గుడిసెల విషయంలో రఘుమోహన్రావు కౌలు దారు అయిన జనార్దన్ రెడ్డి ఫిర్యాదు మేరకు కూడా గతంలో 32 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిం దన్నారు. గ్రామంలో ఇప్పటికి సంచలనాత్మకంగా మారిన ఈ గుడిసె వాసుల వివాదం రోజురోజుకు కొత్త పలుకులు తిరుగుతుండడంతో ఎంతో ఉత్కంఠ నెలకొంది. ఇది ప్రభుత్వ భూమి అని సీపీఐ(ఎం) నాయకులు పట్టా భూమి అని కష్టారెడ్డి రఘు మోహన్ రావుకు ఈ భూమికి ఎలాంటి సంబంధం లేదని రెవెన్యూ శాఖ ఇలా పలు కోణాల్లో చర్చ కొనసాగుతోంది. రెవెన్యూ రికార్డుల్లో ఎక్కడ కూడా రఘుమోహన్రావు పేరుగాని వారసుల పేరు కానీ లేదని ఇప్పటికే రెవెన్యూ శాఖ పలు విభాగాల అధికారులకు ప్రజలకు స్పష్టం చేసింది. పులియాల కష్టారెడ్డికి మరియు వారి భార్య వసంతకి దత్తత రూపంలో ఇచ్చిన పట్టా 1/70 యాక్ట్ ప్రకారం చెల్లదని ఐటీడీఏ పీవో మరియు కలెక్టర్ కష్ణ ఆదిత్యలు తీర్పు ఇచ్చారు ఈ తీర్పును సవాలు చేస్తూ కష్టారెడ్డి హైకోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చారు. మూడు నెలల్లో ఈ భూమిపై స్పష్టత రావాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో విచారణ కొనసాగుతోంది ఈ తరుణంలో స్థానిక తహసిల్దార్ ప్రభుత్వ భూమి అని పంచినామా చేయడంతో సీపీఐ(ఎం) నాయకులు నివాస గహాలు లేని అద్దెలకు ఉంటున్న పేద ప్రజలను సమీకరించి గుడిసెలు వేయడం జరిగింది. దీనిపై ముందు ముందు ఏమి జరుగుతుందోనని మండల వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. దీనిలో భాగంగా గతంలో 32 మందిపై పసర ఎస్ఐ సిహెచ్ కరుణాకర్ రావు మోహన్ రావు కౌలుదారు అయిన జనార్ధన్ రెడ్డి ఫిర్యాదు మేరకు 32 మందిపై బైండవర్ కేసు నమోదు చేశారు. అనంతరం వారిని తహసిల్దార్ ముందు హాజరు మరిచి విడుదల చేశారు. తాజాగా గురువారం కృష్టారెడ్డి ఫిర్యాదు మేరకు సిపిఐ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి జిల్లా నాయకులు పొదిల్ల చిట్టిబాబు మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి పై మరోమారు నోటీసులు ఇష్యు చేసినట్లు తెలిపారు. ముందు ముందు మరిన్ని నమోదైన వెనకడుగు వేసే ప్రసక్తే లేదని నాయకులు పేర్కొంటూ గుడిసెవాసులు ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని భరోసా కల్పిస్తున్నారు.



వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర : తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణ-పాలకుర్తి

వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి రైతాంగాన్ని అప్పుల ఊబిలో నెట్టేం దుకు కేంద్రం కుట్ర చేస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల సారయ్య ఆరోపించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సవరణ బిల్లును నిరసిస్తూ గురువారం మండలంలోని గూడూరులో రైతులతో కలిసి ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తామని హామీ ఇచ్చి వ్యవసాయాన్ని కార్పోరేట్ల కట్టపెట్టే మూడు నల్ల చట్టాలు తెచ్చే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం చేసిన సుదీర్ఘ పోరాట ఫలితంగా నల్ల చట్టాల్ని వెనక్కి తీసుకోక తప్పలేదని, ఇప్పుడు మరో రూపంలో అమల్లోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. విద్యుత్ సవరణ బిల్లు చట్టం అమలయితే కరెంటు చార్జీలు పేదలపై, రైతులపై అధిక భారం పడే ప్రమాదం ఉందన్నారు. కార్పొరేట్ల అనుకూల విధా నాలను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఆదానీ. అంబానీ లకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో కిసాన్ సంఘర్షణ ర్యాలీలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బెల్లి సంపత్, పనికిర రాజు, సారయ్య, రవి, చెరిపల్లి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా సమ్మక్క సారమ్మ జాతర

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామపంచాయతీ ఫ్రూట్ ఫారం గ్రామంలో గురువారం సమ్మక్క సారమ్మ జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన పూజారి, చల్వాయి సర్పంచ్ వీసం సమ్మయ్య ఆధ్వర్యంలో వందమందికి పైగా శివసత్తులు మేళ తాళాలతో శివసత్తుల పూనకాలతో సమ్మక్క తల్లిని గద్దెకు తీసుకొని వచ్చారు. హైదరాబాద్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది శివసత్తులు జాతరను సందర్శించిన ప్రజల మనోగతాలను అభిష్టాలను వివరించి ప్రత్యామ్నాయాలను సూచించి వారి మన్ననలను పొందారు. సుమారు 30 సంవత్సరాల క్రితం ఒక చిన్న చెట్టు కింద ప్రారంభమైన ఈ జాతర ఈనాడు హైదరాబాద్ సిటీ మొదలుకొని ఇతర రాష్ట్రాల నుండి భక్తులు చేరుకొని మొక్కులు చెల్లించే స్థాయికి చేరుకుంది. జాతర సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐసిఐహెచ్ కరుణాకర్ రావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నేడు భక్తులు మొక్కులు చెల్లింపు కార్యక్రమం నిర్వహించనుండగా శనివారం సమ్మక్క సారలమ్మలు తిరిగి వన ప్రవేశం చేయనున్నారు. చల్వాయి గ్రామంలో గ్రామాన్ని ఐక్యంగా ఉంచాలని ఎంతో ప్రయత్నం చేసినప్పటికిని సాధ్యం కాకపోవడంతో తను వాగ్దానం చేసిన విధంగా రెండు బొడ్రాయిలను సర్పంచ్ ఏర్పాటు చేసి స్వంత ఖర్చులతో వేడుక జరిపించి అవురా అనిపించారు. అదే స్థాయిలో జాతరను కూడా నిర్వహిస్తున్నారు. బుధవారం ప్రారంభమైన ఈ జాతర శనివారంతో ముగియనుంది. శుక్రవారం పెద్ద ఎత్తున జనం రానున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు తాగునీరు, భోజనం తదితర సౌకర్యాలను ఆలయ కమిటీ సభ్యులు రాజు, ప్రసాద్, సాంబశివరావు బొడిగ రఘు అగ్రెమ్ రాజు సలేంద్ర రాజకుమార్ కల్పిస్తున్నారు. శుక్రవారం జాతరకు భారీ స్థాయిలో వీఐపీలు చేరుకోనున్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
హనుమకొండ
8
శుక్రవారం 27 జనవరి 2023

ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, బిజెపి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేసి ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని పార్లమెంట్ విస్తారక్ రఘురాం అన్నారు. మండల కేంద్రంలో గురువారం మండల పదాధికారుల సమావేశం మండల అధ్యక్షులు గడ్డం రమేష్ అధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. బూత్, మోర్చాస్థాయిలో పూర్తి కమిటీలు వేయాలని, కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయి సమయాన్ని కేటాయించాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల నాగరాజు, నాయకులు రమేష్, మురళి, సత్యనారాయణ, రామకష్ణ, రవి, దేవరాజ్, విద్యాసాగర్, రమేష్ పాల్గొన్నారు.

నల్లకుంట చెరువు కట్టపై యథేచ్ఛగా నిర్మాణాలు

నవతెలంగాణ-శాయంపేట



భూముల ధరలకు రెక్కలు రావడం, లక్షలాది రూపాయల ధరలు పలుకుతుండడంతో చెరువు కట్టలను సైతం కబ్జా చేస్తున్నారు. చెరువు కట్ట పైనే మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ భవనాన్ని నిర్మిస్తున్నారు. విషయం తెలిసినా పంచాయతీ కార్యదర్శి సునీల్ రెండు సార్లు షోకాజ్ నోటీసులు జారీ చేయగా, రెవెన్యూ కార్యాలయం నుండి వీఆర్ఏ ద్వారా నోటీసులు అందించారు. అయినప్పటికీ యధావిధిగా పనులు కొనసాగుతున్నాయి. మండలంలోని మైలారం గ్రామంలోని సర్వేనెంబర్ 470 లోని నల్లకుంట చెరువు కట్టపై మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ భవనాన్ని నిర్మాణం చేపట్టారు. గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణం చేపడుతున్నారని విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి సునీల్ ఈనెల 13న అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తున్నారని పనులను నిలిపివేయాలని షోకాజు నోటీసు జారీ చేశారు. అయినప్పటికీ ఈనెల 22న ఆదివారం కమ్యూనిటీ భవనానికి స్లాబ్ నిర్మాణం వేశారు.

దీంతో ఈ నెల 24న మరల పంచాయతీ కార్యదర్శి సునీల్ భవన నిర్మాణం చేపడుతున్న స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్స్ సమర్పించాలని, లేనియెడల అధికారుల ఆదేశాల మేరకు చర్య తీసుకుంటామని రెండోసారి నోటీసు జారీ చేశారు. నల్లకుంట చెరువు శిఖంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని విషయం తెలుసుకున్న తహసిల్దార్ చలమల్ల రాజు రెవెన్యూ ఎన్ఫోర్స్మెంట్ ఆక్ట్ ప్రకారం నోటీసులు జారీ చేయాలని ఏఆర్ఐ హుస్సేన్ ను ఆదేశించడంతో ఈనెల 23న సంబంధిత విఆర్ఏ తో మున్నూరు కాపు సంఘం అధ్యక్షునికి నోటీసులు జారీ చేశారు. చెరువు శిఖంలో మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణం ఏదేచ్ఛగా చేపడుతుండడంతో, అదే గ్రామానికి చెందిన మరొక వ్యక్తి చెరువు శిఖంలో రేకుల షెడ్డు నిర్మాణానికి పోల్స్ నిర్మాణం చేపట్టాడు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలకు అధికారులు అడ్డుకట్ట వేయకుంటే మరిన్ని నిర్మాణాలు జరిగే అవకాశం ఉందని, చివరికి చెరువు అంతరించిపోయే ప్రమాదం ఉందని, దీంతో ఆయకట్టు రైతులకు సాగునీటిఇబ్బందులు తలెత్తుతాయని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసి, ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా శివలింగం ఊరేగింపు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని పర్వతాల గుట్టపై కొలువైన పర్వతాల శివాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో బాగంగా నేటి నుండి ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మొదటి రోజైన (గురువారం) శివ లింగం ఊరేగింపులో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. అనంతరం శివాలయాన్ని సందర్శించి అక్కడి పనుల పురోగతిని పర్యవేక్షించి మూడు రోజుల మహా అన్నదాన కార్యక్రమం పనులను పరిశీలించారు. పర్వతగిరి బస్టాండ్ నుండి గుట్ట మీదికి జీపు సర్వీసులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి, ఎంపిటిసి మాడుగుల రాజు,సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్, నాయకులు సోమేశ్వర రావు, పంతులు నాయక్, బానోతు వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు వైద్యుల లక్ష్మీ బుచ్చిరెడ్డి దంపతుల కుమారుడు ప్రశాంత్ శ్రీజల వివాహ వేడుక పరకాల జీఎంఆర్ గార్డెన్లో గురువారం జరిగింది. ఈ వేడుకలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు బహుకరించారు. మైలారం గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు మోతే సమ్మయ్య కరుణ దంపతుల కుమార్తె మౌనిక రెడ్డి మంగళ స్నాన మహోత్సవ వేడుకలకు జెడ్పి చైర్ పర్సన్ హాజరై నూతన వస్త్రాలను బహుకరించారు. దూదిపాల రాజిరెడ్డి అరుణ దంపతుల కుమార్తె మౌనిక రెడ్డి నిశ్చితార్థ వేడుకలకు, గోవిందాపూర్ లో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర పైడి అరుణ దంపతుల నూతన గహ ప్రవేశ వేడుకలకు జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి హాజరై పట్టు వస్త్రాలను బహుకరించారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, సర్పంచులు అరికిళ్ల ప్రసాద్, బైరి శ్రీనివాస్, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, ఎంపిటిసి వేణుగోపాల ప్రసాద్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి మోహిబుద్దీన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభమైన పర్వతాల శివయ్య వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని పర్వతాల గుట్ట పై మూడు రోజుల పాటు జరిగే శివయ్య కు గురువారం నుండి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.మొదటి రోజున తోరణాలు,గ్రామ దేవత పూజలు,హెూమం,నైవేద్యం,గ్రామ ఉ ఊరేగింపు, జలాధి వాసం,భక్తులతో అభిషేకం, పూజా కార్యక్రమాలు,నాలుగు వందల మంది పిల్లలతో వందేమాతరం మరియు చప్పట్లతో శివనామ స్మరణ తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆలయ కమిటీ నిర్వాహకులు,స్థానిక సర్పంచ్ మాలతి,గ్రామ పుర ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

టిడబ్ల్యూజేఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సంగెం

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మండల కమిటీ సమావేశం గురువారం తీగరాజుపల్లి ఎన్టీఆర్ సెంటర్లో జరిగింది. ఈ సమావేశంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సదిరం కుమార్(సూర్య), ప్రధాన కార్యదర్శిగా ఐతే కుమార్(బెస్ట్ వాయిస్), కోశాధికారిగా పులి రాజశేఖర్ (ఘంటా రావం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా స్టేట్ ఈ సి మెంబర్ మచ్చిక వెంకటేశ్వర్లు(ఆంధ్రప్రభ), జిల్లా కోశాధికారి గాయపు రాజురెడ్డి (నవతెలంగాణ)హాజరైనారు. ఈకార్యక్రమంలో అదరసాని రాజేశ్వర్ రావు (అక్షరం), లునావత్ విజయ్ (సామాజిక తెలంగాణ),మోడెంహరికృష్ణ (వాస్తవం),సిద్ధ నాగరాజు (పీపుల్స్ న్యూస్),వేల్పుల అనిల్(స్పాట్ వాయిస్) అఖిల్ (నేటిదాత్రి) తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చల్లా పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో మతి చెందిన బండి ప్రవీన్, కౌకొండ గ్రామంలో మతి చెందిన ఉప సర్పంచ్ ముక్కెర సురేష్ తల్లి ముక్కెర కోమురమ్మ పార్థీవ దేహాలను సందర్శించి నివాళులర్పించిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. అదేవిధంగా కొద్దిరోజుల క్రితం రాయపర్తి గ్రామంలో మతిచెందిన పున్నం బొందయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, ఉపాధ్యక్షుడు ముక్కెర సురేష్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బొల్లారం అనిల్, దళిత బందు మండల కోఆర్డినేటర్ కోడపాక కరుణాకర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివరెడ్డి, సర్పంచులు సరిత రాజిరెడ్డి, మేకల రమేష్, ఎంపిటిసి మేకల సతీష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముక్కెర రాజు, బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పర్వతాల శివాలయానికి పోటెత్తిన భక్తులు



సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయం

నేటి నుండి మూడు రోజులపాటు కన్నుల పండుగ

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

నేడు హోమం, విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం

నవతెలంగాణ-పర్వతగిరి

700 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగి ఎలాంటి పూజలకు నోచుకోక కనుమరుగవుతున్న శివలయానికి పూర్వ వైభవం తీసుకవస్తు అన్ని హంగులతో తీర్చిదిద్ది, విద్యుత్ కాంతులతో జిగేల్ మనిపించే విదంగా రూపొందించారు పర్వతగిరి మండల కేంద్రంలో పర్వతాల శివాలయాన్ని.పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెం దిన ప్రముఖ వ్యాపార వేత్త ఎర్రబెల్లి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో సుమారు 12 కోట్ల రూపాయల వ్యయంతో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తూ భక్తులకు కనువిందు చేసే విదంగా గుడిని నిర్మించారు.దాతల సహకారం,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అండ, స్థానిక ఎమ్మెల్యే ఆరురి రమేష్ సహకారంతో పర్వతాల గుట్టపై గుడిని నిర్మించారు.అత్యాధునిక రాతి శిల్పాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి 700 ఏళ్ల క్రితం పూజలు అందుకున్న శివుడు మళ్ళీ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో గుడిలో నిత్యాపూజలు అందుకోబోతున్నాడు. నేటి కార్యక్రమంలో భాగంగా ఉదయం గుడి ప్రాంగణంలో వేద పండితుల మధ్య హెూమం నిర్వహించి,గణపతి పూజ,గ్రామంలో విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు.

గుడి ఆవరణలోని రిజర్వాయర్‌లో బోటింగ్ సదుపాయం

పర్వతాల గుడి పక్కనే ఉన్న రిజర్వాయర్ లో భక్తులకు, పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండే విదంగా రాష్ట్ర పర్యాటక శాఖ చెరువులో 2 పడవలను ఏర్పాటు చేసింది. దైవ దర్శనం కోసం వచ్చే వారికి కాస్త ఉపశమనం కలిగే విదంగా పిల్లలకు ,పెద్దలకు ఆహ్లాదం దొరికే విధంగా ఇలాంటి సౌకర్యాలు కల్పించినట్టు టూరిస్ట్ శాఖ అధికారులు తెలిపారు.

ఆరురి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం

పర్వతాల దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిత్యాన్నదాన కార్యక్రమం చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే ఆరురి రమేష్ మూడు రోజుల పాటు శివాలయ దర్శనానికి వచ్చే వేల మంది భక్తులకు మూడు రోజుల పాటు భోజనానికి ఎలాంటిఆటంకం కలగకుండా ఉండేందుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ నిర్వహకులు తెలిపారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సాయంత్రం గుట్టపై శివాలయం రంగురంగుల డిజైన్ల బల్బులతో ముస్తాబు చేసిన గుడి జిగేల్ మంటుంటుంటే గుడి కింద ఏర్పాటు చేసిన సాంస్కతిక కార్యక్రమాలు భక్తులను మంత్ర ముగ్దులను చేసింది.అనంత లక్ష్మీ ప్రవచనాలు, రజని సిస్టర్‌చే గానకచేరి కార్యక్రమాలు అలరించాయి.అంతేగాగా ఆర్డీఎఫ్ కళాశాల విద్యార్థులచే ప్రతి క్షణం హర హర మహాదేవ శంభో శంకర ధ్వనులతో గుడి ఆవరణం మార్మోగింది.

ఊరేగింపులో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే అరూరి రమేష్

పర్వతాల శివాలయ పున:ప్రతిష్ట మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా నేడు హెూమం, విగ్రహా ఊరేగింపు నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు ఇట్టి కార్యక్రమాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొని శివ లింగానికి జలభి షేకం చేశారు. అనంతరం హెూమ కార్యకంలో పాల్గొన్నారు.

స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలి



ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు ముమ్మిడి శ్రీకాంత్

నవతెలంగాణ-ఐనవోలు

మోడిపాలనను నిరసిస్తూ బైక్, ట్రాక్టరు ర్యాలీ. మోడీ ప్రభుత్వానికి రైతును రాజును చేయాలనే చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్వామినాథన్ కమిషన్ సిఫారసు లను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ముమ్మిడి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మండల కేంద్రం లో మోడి రైతు వ్యతిరేక విదానాలను నిరసిస్తూ గురువారం ఏర్పాటు చేసిన బైక్, ట్రాక్టరు ర్యాలీకి ముఖ్య అథిదిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఐనవోలు తెలంగాణ తల్లి జంక్షన్ నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ రైతులను రాజులను చేస్తానని చెప్పి బీకారులను చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా బీజేపీ ప్రభుత్వానికి రైతులపై ప్రేమ ఉంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసు లను వెంటనే అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. మోడి ప్రభుత్వం రైతుఆత్మహత్యలను నివారించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేరళ ప్రభుత్వం అమలు చేస్తున్న మాదిరిగా రైతు రుణవిముక్తి చట్టాన్ని పార్లమెంట్ లో పెట్టి అమలు చేయాలని, అలాగే కనీస మద్దతు దర చట్టాన్ని చేయాలని, రైతులు పండించాడినికి అయిన ఖర్చుపై 50శాతం అదనంగా వచ్చేవిధంగా చట్టాలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, ముల్కలగూడెం సర్పంచ్ బండి పర్వతాలు మాట్లాడుతూ రైతుల నడ్డివిరిచే విద్యుత్ సవరణ బిల్లును మోడి ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. మూడు నల్ల చట్టాలను రైతుల సుదీర్ఘపోరాటం వల్ల వెనక్కి తీసుకున్న ప్రభుత్వం ఆసందర్భంగా రైతు సంఘాలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీకూడా నెరవేర్చలేదని 11 నెలలుగా కాలయాపన చేస్తున్నారని తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మోడి ప్రభుత్వం రైతు వ్యతిరేకత విదానాలను వెనక్కి తీసుకోవడంతో పాటు రైతులకి ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమం లో తెలంగాణ రైతు సంఘం మండల ప్రదాన కార్యదర్శి మేకిరి మోహన్‌రావు, మండల అధ్యక్షుడు మడిగె నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు, గుండెకారి మహేందర్, కె.నారాయణ రెడ్డి, కె.కవిత, మండల నాయకులు పిడుగు దయాకర్, పిడుగు కొమురయ్య, ఉప్పలయ్య, కొమురయ్య, నర్సయ్య, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా హనుమకొండ జిల్లా ఏఐకేఫ్, ఏఐకేఎస్ రైతు సంఘాల ఆధ్వర్యంలో బైకు ర్యాలీ వేయి స్తంభాల గుడి నుండి కాళోజి సెంటర్ వరకు తీయడం జరిగిందిఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా ఏఐకేఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, ఏఐకేఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చుక్కయ్య హాజరై జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి అక్రమంగా తీసుకువచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని



రైతులు పండించిన అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సూచన మేరకు సీ2 ప్లస్ 50శాతం ప్రకారం మద్దతు ధరలను గ్యారెంటీ చట్టం చేయాలని రైతుల కౌలు రైతుల రుణాలను రద్దు చేయాలని విద్యుత్ బిల్లును రద్దు చేయాలని రైతుల మోటార్లకు మీటర్లు వద్దని వ్యవసాయ పంటలకు బీమా పథకం అమలు చేయాలని కోరారు రైతులకు వ్యవసాయ కార్మికులకు 60 సంవత్సరాలు పైబడిన వారికి నెలకు రూ.5వేలు రూపాయలు పెన్షన్ ఇవ్వాలని కోరారు.

ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమంలో మతి చెందిన రైతులకు నష్టపరిహారము ఇవ్వాలని ఉద్యమము సందర్భంలో పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు దామెర సుదర్శన్ , సిలువేరు నరేష్, బొల్లం సాంబరాజు, మేకల సారంగపాణి, సిలువేరు శ్రీనివాస్, దామెర మల్లేష్, మంద సుధాకర్మంద చందు తదితరులు పాల్గొన్నారు.

గులాబీ గూటికి హస్తం యువకులు

నవతెలంగాణ-దామెర

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ యువ నాయకులు

ఉద్యమ పార్టీ వైపే యువకులు చూస్తున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. దామెర మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు 20 మందికి పైగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో హనుమకొండలోని వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు .వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో కొత్త పాత అనే తేడా లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి అందరూ కషి చేయాలని యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళి ట్యాంక్ బండ్‌పై జాతీయ పతాక ఆవిష్కరణ

నవతెలంగాణ-సుబేదారి

భద్రకాళి ట్యాంక్ బండ్ పైన జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిధిలోని భద్రకాళి ట్యాంక్‌బండ్ పైన 150 ఫీట్ల ఎత్తులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మన రాజ్యాంగాన్ని అమలుపర్చిన రోజుగా గణతంత్ర దినోత్సవముగా జరుపుకుంటాం అని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కషి వల్లనే మనము రాజ్యాంగాన్ని నిర్మించుకోవడం జరిగినదన్నారు. ప్రపంచ దేశాలలో మన దేశం అంటే ఎంతో విలువైన ప్రాధాన్యత ఇస్తారు అని అన్నారు. మనకు ఈ కీర్తి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అని, ఆ మహనీయుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మహా నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ ప్రావీణ్య రెడ్డి, కూడా చైర్మన్ సుందర్‌రాజు, 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

మేలుహ రైసింగ్ సన్ స్కూల్లో సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



మేలుహ రేసింగ్ సన్ స్కూల్లో గురువారం రోజున సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం మరియు రిపబ్లిక్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగ ఏజిఎం శ్రీనివాస్ రిపబ్లిక్ డే గొప్పదనం గురించి విద్యార్థులకు వివరించారు. రిపబ్లిక్ డే అనగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజునే రిపబ్లిక్ డే గా జరుపుకుంటామని తెలిపారు. వసంత పంచమి సందర్భంగా పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంధ్య ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

నవతెలంగాణ-కాజీపేట

భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన రాజ్యాంగం, మనువాదం అనే అంశంపై సదస్సు అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం పిఎఫ్ ఆఫీస్ సెంటర్ లో నిర్వహించడం జరిగింది. ముఖ్య ముఖ్యఅతిథిగా హాజరై మంద సంపత్ హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతదేశంలో దళితులు నేటికీ అభివద్ధికి ఆమడ దూరంగా, అంటరాని వారిగావివక్షతలను ఎదుర్కొంటూ బ్రతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని చట్టంముందు అందరూ సమానమే అనే భావనను నేటి మనువాద పాలకులు, కులాలు మతాల పేరుతో విభజించి ప్రజల మధ్య అల్లర్లు సృష్టించి, ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం కెవిపిఎస్ అనేక పోరాటాల్లో ప్రజలంద రూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో కెవిపిఎస్ జిల్లా ఉ పాధ్యక్షులు దూడపాక రాజేందర్, అర్థం రాంకి, రేణిగుంట చందర్, ప్రజా సం ఘాల నాయకులు తొట్టె మల్లేశం, కంచర్ల కుమారస్వామి, నోముల కిషోర్, పల్ల కొండ శ్రీకాంత్, స్రవంతి, శ్వేత, జడ రమేష్, రాజు, యువన్, కర్ణాకర్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్ వినయ్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-పరకాల

వరంగల్ గ్రంథలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్ అనారోగ్య సమస్యలతో ఇంటికే పరిమితం కావడంతో గురువారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పట్టణంలోని వినయ్ నివాసానికి వెళ్లి పమర్శించారు. సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం ఎలా ఉంది. ఎందుకు ఇలా అయిందని కారణాలను తెలుసుకున్నారు. ఆరోగ్యం కుదుటపడే వరకు విశ్రాంతి తీసుకోవాలని, బయటికి వెళ్లరాదని ,డాక్టర్ల సూచనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కౌన్సిలర్ దామెర మొగిలి, నాయకులు పావ్ శెట్టి వెంకన్న, మహిళ పట్టణ అధ్యక్షులు గంట కళావతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా లింగారావు

నవతెలంగాణ-ఐనవోలు

టీఎస్ యూటిఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శిగా లింగారావు ను గురువారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శిగా ఐనవోలు మండలంలోని ఉడుతగూడెం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న చుంచుకాల లింగారావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లింగారావు మాట్లాడుతూ ఈ బదిలీల్లో సర్వీస్ తో సంబంధం లేకుండా అందరికీ అవకాశం కల్పించాలని అలాగే ప్రభుత్వము నిలుపుదల చేసిన13 జిల్లాలలోని స్పౌస్ బదిలీలు చేయాలని మరియు 317 లో స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు జిల్లా, రాష్ట్ర ప్రధాన బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

జీఎం ఇండస్ట్రీ హరి ప్రసాద్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు

నవతెలంగాణ-సుబేదారి

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జీ ఎమ్ ఇండస్ట్రీ హరి ప్రసాద్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు ను గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,పోలీస్ కమిషనర్ రంగనాథ్ చేతుల మీద గా అందుకున్నారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ ఈ అవార్డు పొందడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. అలాగే ఈ అవార్డు నాకు మరింత బాధ్యత పెంచింది, మరింత ఉత్సాహం తో పని చేస్తామన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ఆఫీస్ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు

సీడీపీవో మధురిమకు ఉత్తమ ఉద్యోగి అవార్డు

నవతెలంగాణ-సుబేదారి

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీ డీ పీ వో మధురిమ ఉత్తమ ఉద్యోగి అవార్డు ను గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ రంగనాథ్ చేతుల మీద గా అందుకున్నారు. మహిళా శిశు దివ్యాంగుల, వయోవద్ధుల సంక్షేమ శాఖ హనుమకొండ ప్రాజెక్ట్ సీడీపిఓ కొండపల్లి మధురిమ మాట్లాడుతూ ఈ అవార్డు పొందడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. అలాగే ఈ అవార్డు నాకు మరింత బాధ్యత పెంచింది, మరింత ఉత్సాహం తో పని చేస్తామన్నారు.ఈ సందర్భంగా హనుమకొండ ప్రాజెక్ట్ సూపర్వైజర్స్, ఆఫీస్ సిబ్బంది, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ టీ ఎస్ జీ వోస్ సీడీ పివోకు శుభాకాంక్షలు తెలిపారు.

పర్వతాల గుట్టపై ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని పర్వతాల గుట్టపై నేటి నుండి మూడు రోజుల పాటు జరుగనున్న శివాలయం పున: ప్రతిష్టాపన మహెూత్సవానికి వచ్చే భక్తులందరికి అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా అన్నదాన ఏర్పాట్లను బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గురువారం పరిశీలించారు. మూడు రోజుల ఆలయ ప్రతిష్టాపన మహెూత్సవంలో భాగంగా చేపట్టిన శివ లింగ ఊరేగింపులో పాల్గొని గుట్టపై ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్వతగిరి బస్టాండ్ నుండి గుట్ట పైకి జీపు సర్వీసులను ఎమ్మెల్యే గారు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, స్థానిక సర్పంచ్ మాలతి,సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్ నాయకులు సోమేశ్వర రావు, పంతులు నాయక్,ఎస్సై డి.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా పీడి భద్రునాయక్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు

నవతెలంగాణ-సుబేదారి

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెప్మా పీ డి భద్రు నాయక్ కు ఉత్తమ ఉద్యోగి అవార్డు ను గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,పోలీస్ కమిషనర్ రంగనాథ్ చేతుల మీద గా అందుకున్నారు. ఈ సందర్భంగా భద్రు నాయక్ మాట్లాడుతూ ఈ అవార్డు పొందడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, ఆఫీస్ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏనుగల్ ఉన్నత పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న కల్లూరి వెంకటేశ్వర్లు తండ్రి జ్ఞాపకార్థం గురువారం గురువారం ప్రధానోపాధ్యాయురాలు హైమావతి మరియు గ్రామ సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి చేతుల మీదుగా పాఠశాలలోని పేద విద్యార్థులకు ఉచితంగా టై,బెల్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు భూక్యా రాములు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఎంపీడీవోగా కృష్ణమూర్తి

నవతెలంగాణ-శాయంపేట

భారత గణతంత్ర దినోత్సవ ఉత్సవాలలో శాయంపేట ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి ఉత్తమ ఎంపీడీవో గా పురస్కారం అందుకున్నారు. హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాస్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని ఎంపీడీవో కష్ణమూర్తి అందుకున్నారు. ఉత్తమ ఎంపీడీవో గా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎంపీడీవో కష్ణమూర్తిని గురువారం ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి మోహిబుద్దీన్ తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు శాలువాతో సత్కరించారు. ఉత్తమ పోలీస్ కానిస్టేబుల్‌గా శ్రీనివాస్ ప్రసాద్, రవీందర్, తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్ జే. సంపత్ ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కావడంతో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసా పత్రాలను అందుకున్నారు. కానిస్టేబుల్ శ్రీనివాస ప్రసాద్, రవీందర్ లను సీఐ శ్రీనివాసరావు, ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు, తోటి పోలీసులు అభినందించారు.

108 సిబ్బందికి ప్రశంసా పత్రం

నవతెలంగాణ-సుబేదారి

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 108 సిబ్బంది కి ప్రశంసా పత్రం అందుకున్నారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన పతాక ఆవిష్కరణ లో హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాలో జీ వి కే, ఈ ఎమ్ ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ 108,102,1962 లలో ఉత్తమ సేవలు అందించినందుకు ప్రాజెక్టు అధికారి శివ కుమార్ వారి బృందం హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్ చేతుల మీద ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆఫీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎల్కతుర్తి కానిస్టేబుల్‌కి అత్యున్నత పురస్కారం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎలుకతుర్తిలో పనిచేస్తున్న కానిస్టేబుల్ కష్ణమోహన్ కు, 74 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని, ఆయన పనితీరును గుర్తించి, చేసిన సేవల గాను, అత్యున్నత పోలీస్ పురస్కారాన్ని సిపి రంగనాథ్ చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే పోలీస్ మెడల్ ను సైతం ఇచ్చారు. కాజీపేట డివిజన్ పరిధిలోని 8 పోలీస్ స్టేషన్‌లలో ఎల్కతుర్తి లో పనిచేస్తున్న కష్ణమోహన్ కు పురస్కారం రావడం అభినందనీయమని, సిఐ ఎస్.శ్రీనివాస్, ఎస్ఐ జక్కుల పరమేష్ అన్నారు. పోలీస్ సిబ్బంది సైతం ఆయనను అభినందించారు.

బన్సీలాల్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని 74వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఉత్తమ ఉద్యోగి అవార్డు తీసుకుంటున్న మండల కేంద్రంలోని తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న బన్సీలాల్ కు పత్రిక మిత్రులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, కార్మికులు , రైతులు , మరియు సిబ్బంది గురువారం హదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

ఫిబ్రవరి 1 నుండి మినీ అగ్రంపహాడ్ జాతర

నవతెలంగాణ-ఆత్మకూర్



వచ్చే నెల ఒకటి నుండి మినీ అగ్రంపహాడ్ జాతర జరుగుతుందని జాతర ఈఓగుల్లపెల్లి శేషగిరి తెలిపారు. మండలంలోని అగ్రంప హాడ్ జాతర ప్రాంగణంలో గురువారం ఆయన సమ్మక్క సారక్కలను ద ర్శించుకున్న అనంతరం మాట్లాడుతూ మినీజాతరకు ఏర్పాట్లు చేశామన్నారు. జాతరకు లక్షమంది రానున్నట్లు తెలిపారు.జాతరకు నీటి సదుపాయం కల్పిం చామని.. పారిశుధ్య నిర్వహణ కొనసాగుతున్నది అన్నారు.విద్యుత్ సౌకర్యం కూ డా ఏర్పాటు చేస్తున్నామన్నారు.పూజారులు జాతరను అత్యంత శ్రద్ధ తో నిర్వహి స్తారని భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో పూజారు లు గోనేల సారంగపాణి, వెంకన్న,గుల్లపెల్లి సాంబశివరావు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపీడీవోకు ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో పనిచేస్తున్న మండల ప్రజాపరిషత్ అభివద్ధి అధికారి సుమవాణి కి 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమ ఎంపీడీవో గా ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ గోపి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తన సేవలు గుర్తించి ఉత్తమ అధికారిగా ప్రశం సా పత్రాన్ని అందించినందుకు కలెక్టర్ గోపికి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే కి కృతజ్ఞతలు తెలిపారు.